PEOPLES DAIRY
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
RNI NO: TEL/TEL/2009/28544

WANTED
రిపోర్టర్స్ కావలెను
తెలుగు రాష్ట్రాల్లో పీపుల్స్ డైరీ దినపత్రికలో పనిచేయుటకు మండలాలు, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు కలిగిన అభ్యర్థులు క్రింది నెంబర్‌లలో సంప్రదించండి.
Cell : 9493019044, 9618509859

సంపుటి : 15 | సంచిక : 104 | Vol : 15 | Issue : 104 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, ఆదివారం 24 ఆగస్టు 2025 | Karimnagar, Sunday 24 August 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00

## మూసీ ప్రక్షాళనకు భారీగా నిధులు

- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం..
- ఇప్పటికే రూ.4100 కోట్లు కేటాయింపు
- తాజాగా రూ.375 కోట్ల విడుదలకు ఉత్తర్వులు



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రజల ఆశల ప్రాజెక్ట్‌గా భావిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం రూ.375 కోట్లను విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నగరానికి కొత్త అందం.. ఆధునిక వసతులు లభించనున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రీనరీ ప్రదేశాలు పెరగడంతో నగర వాతావరణం మరింత ఆరోగ్యకరంగా మారనుంది. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభించే అవకాశం ఉందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

మూసీ నది ప్రక్షాళనకు తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ నగర శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.375 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగే అవకాశాలు (మిగతా 2లో...)

## ఫోన్లే యమపాశాలు!

### పిల్లల ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ గేమ్స్

- ప్రమాదకరంగా మారుతున్న స్మార్ట్‌ఫోన్స్
- చేయిదాటితే కాపాడుకోవడం కష్టమే...
- తల్లిదండ్రులు అప్రమత్తం కావాల్సిన సమయమిదే...
- ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్ బారిన పడకుండా చూసుకోవాలి



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : కోరింది కొనిచ్చి అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు.. తమ కళ్ల ముందే విగతజీవులుగా పడి ఉంటే.. ఆ తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. బతికిఉండగానే నరకం అనుభవిస్తున్నట్లు ఉంటుంది ఆ బాధ. ఆ గుండె కోతకు కారణమై పిల్లల ఉసురు తీస్తోంది ఆన్‌లైన్ గేమింగ్. ఇటీవల తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో పబ్జీ గేమ్‌కు బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు 9వ తరగతి విద్యార్థి. రోజూ 10 గంటలకు పైగా గేమ్స్ ఆడుతున్నాడని భయాందోళనలకు గురైన పేరెంట్స్.. ఫోన్ తీసేసుకున్నారు. దీంతో మనస్తాపం చెందిన బాలుడు.. ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మానసిక వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లినా.. పిల్లాడు దారికి రాలేదంటేనే.. ఈ ఆన్‌లైన్ గేమ్స్ ఎంత ప్రమాదకరంగా ప్రభావితం చూపిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఇలాంటి ఘటనలు ఇదే మొదటిసారి కాదు. గతంలో బీహార్‌లో పబ్జీ గేమ్‌కు బానిసగా మారి.. రైలు పట్టాలపై గేమ్ ఆడుతూ ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇక హైదరాబాద్‌లో ఓ క్యాబ్ డ్రైవర్.. కారు నడుపుతూనే పబ్జీ ఆడిన వీడియో గతంలో సంచలనం సృష్టించింది. ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం పిల్లలపై ఎంతటి ప్రభావం చూపుతుందో నిర్మల్ (మిగతా 2లో...)

## బ్యాట్ కోసం వెళ్లి బాలిక హత్య

- కూకట్‌పల్లి మైనర్ బాలిక కేసులో సంచలన నిజాలు
- ఆ లెటర్ పాతది.. పోలీసులు వెల్లడించిన విస్తుపోయే వాస్తవాలు
- అనేక సందేహాలకు తెరదించిన పోలీసులు
- పథకం ప్రకారమే దొంగతనానికి వెళ్లిన బాలుడు...
- క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు చూసి దొంగతనానికి పథకం




పీపుల్స్‌డైరీ–కూకట్‌పల్లి : కూకట్ పల్లిలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక సహస్ర హత్య కేసును అనేక మలుపుల అనంతరం పోలీసులు ఎట్టకేలకు చేధించారు. పదో తరగతి చదువుతున్న బాలుడు బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి బాలికను హత్య చేసినట్టు విచారణలో తేలింది. అయితే అతడు పథకం ప్రకారమే బాలిక ఇంట్లో దొంగతనానికి వెళ్లాడని పోలీసులు తెలిపారు. విచారణ ప్రారంభంలో నేరం కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, చివరకు నిందితుడు నేరం అంగీకరించాడని తెలిపారు. బాలుడు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు చూసి దొంగతనానికి పథకం వేశాడని పోలీసులు వెల్లడించారు. పూర్తి వివరాలు..

కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పదో తరగతి చదువుతున్న బాలుడు సహస్రను దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ కేసు విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగులోకి (మిగతా 2లో...)

## దేశంలోనే ధనిక సీఎం చంద్రబాబు

### అత్యంత ధనిక, పేద ముఖ్యమంత్రుల జాబితా విడుదల
### అఫిడవిట్లలో పొందుపరిచిన ఆస్తుల వివరాలు ఆధారంగా నివేదిక



పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు రూ. 931 కోట్ల ఆస్తులతో అగ్ర స్థానంలో నిలిచారు. అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కాగా పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రూ. 15.38 లక్షల ఆస్తులతో పేద ముఖ్యమంత్రుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్నారు. జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, కేరళ సీఎం పినరయి విజయన్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

భారత రాజకీయాల్లో ముఖ్యమంత్రుల ఆస్తులకు సంబంధించిన నివేదికలు ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్) తాజాగా విడుదల చేసిన ఓ నివేదిక దేశంలో అత్యంత ధనిక, పేద ముఖ్యమంత్రులు ఎవరో తేల్చి చెప్పేసింది. ఈ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు దేశంలోనే (మిగతా 2లో...)

## వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు

- హైడ్రా ఒక తాత్కాలిక చర్య కాదు...
- ఒకటి రెండేళ్లకు పరిమితం కాదు
- ఎన్ని సవాళ్లు ఎదరైనా వెనక్కి తగ్గం
- ప్రజల నమ్మకాన్ని చూరగొంటున్నాం
- మీట్‌ది ప్రెస్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్‌లో హైడ్రా ఎంత పెద్ద సంచలనంగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్లాట్స్, ఫ్లాట్స్ కొనే వారు ఇప్పుడు అన్ని పత్రాలు ఉన్నా.. హైడ్రా నుంచి అప్రూవల్ తీసుకున్నారా లేదా..? అనేది అడుగుతున్నారు అంటే హైడ్రా ఎఫెక్ట్ ఎంతలా ఉందొ అర్థం చేసుకోవచ్చు. అక్రమ కట్టడాలను కూల్చడం.. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కమిషనర్ చెప్పుకొచ్చాడు. అందుకే హైదరాబాద్‌లో ఇళ్లను కొనే వారు ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిన అవసరం ఉందని కమిషన్ పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో భూముల క్రయ విక్రయాల విషయంలో ఇప్పుడు హైడ్రా పేరు తప్పనిసరిగా వినిపిస్తోంది. ఒక స్థలం, ఫ్లాట్ లేదా భవనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా.. "హైడ్రా అప్రూవల్ ఉందా?" అనే ప్రశ్నను కొనుగోలుదారులు తప్పనిసరిగా అడుగుతున్నారు. దీని ద్వారా హైడ్రా ప్రభావం ఎంత విస్తృతమైందో (మిగతా 2లో...)

## ధర్మస్థల కేసులో బిగ్ ట్విస్ట్

- తప్పుదారి పట్టించిన వ్యక్తి అరెస్ట్
- అతడి వద్ద ఎలాంటి సాక్ష్యాలు లేవు
- కావాలనే తప్పుడు ఆరోపణలు చేశాడని గుర్తించిన పోలీసులు



పీపుల్స్‌డైరీ–ధర్మస్థల : కర్ణాటక ధర్మస్థల ఆలయ సమీపంలో సామూహిక అత్యాచారాలు, హత్యలు, ఖననాలు జరిగాయని ఆరోపించిన సిఎన్ చిన్నయ్యను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో ఆయన ఆరోపణలు అబద్ధమని తేలాయి. ఇన్నాళ్లూ తానే 100కు పైగా మృతదేహాలను పూడ్చి పెట్టానని, ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పిన అతడు తాజాగా చేతులు ఎత్తేసినట్లు అధికారులు వివరించారు. అతడి వద్ద ఎలాంటి సాక్ష్యాలు లేవని, కావాలనే తప్పుడు ఆరోపణలు చేశాడని గుర్తించారు. అలాగే అబద్ధాలు చెప్పిన సుజాత భట్‌ను కూడా అదుపులోకి తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

కర్ణాటకలోని ధర్మస్థల ఆలయం సమీపంలో 'సామూహిక అత్యాచారాలు, హత్యలు, ఖననాలు' జరిగాయని తీవ్రమైన ఆరోపణలు చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆరోపణలు రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించాయి. అయితే ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్వహించిన విచారణలో ఆ వ్యక్తి చేసిన వాదనలు పూర్తిగా అబద్ధమని, కల్పితమని తేలడంతో ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన సాక్షిగా, సమాచారం అందించిన వ్యక్తిగా చెప్పుకున్న సిఎన్ చిన్నయ్య అలియాస్ చెన్నను పోలీసులు అరెస్ట్ చేశారు. (మిగతా 2లో...)

## అవినీతి జలగకు స్థానభ్రంశం

- 'పీపుల్స్‌డైరీ' కథనాలకు స్పందించిన ఉన్నతాధికారులు
- ఆర్‌ఐ-1 పీడ విరగడైందని బాధితుల సంబరాలు
- సింగరేణి తాసిల్దార్ కార్యాలయంకు నూతన ఆర్‌ఐ-1 రాక..!
- దమ్మున్న పత్రిక "పీపుల్స్ డైరీ" అంటూ అభినందనల వెల్లువ
- నిజాలను నిర్భయంగా రాస్తుందంటూ కితాబు

2వ పేజీలో..

పీపుల్స్ డైరీ ఎఫెక్ట్


నా దారి.. వసూళ్ల దారి
అడ్డొచ్చే వారిపై 'నరసింహుడి' ఉగ్రరూపం
- టార్గెట్ "పీపుల్స్‌డైరీ" ప్రతినిధి
- వార్తలు రాసినందుకు అక్రమ కేసులు పెట్టించేందుకు ప్లాన్?
- వసూలు చేయడం మా జన్మహక్కు... బరాబర్ వసూలు చేస్తాం..
- సింగరేణి తహసీల్దార్‌లో ఆర్‌ఐ-1 తీరు ఇది...?
- ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారో అర్థంకావట్లే...
- ఒక్కొక్కటిగా బయటకొస్తున్న ఆర్‌ఐ-1 ఆగడాలు!
- వసూళ్ల కోసం తనకు అసిస్టింగ్‌గా ఓ ప్రైవేట్ వ్యక్తి...
- వార్తలు రాస్తే రగిలిపోతున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్-1?

సహకరించిన ఉద్యోగులను బలిచేశా... ఇప్పుడు 'పీపుల్స్‌డైరీ' సంగతి చూస్తా...

పీపుల్స్‌డైరీలో ఇటీవల ప్రచురితమైన కథనం

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
ఆదివారం, 24 ఆగస్టు 2025
సంపుటి : 15, సంచిక : 104


# ఫోన్లే యమపాశాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఘటన మరోసారి హెచ్చరించింది.

పిల్లల్లో వచ్చే ఈ పరిస్థితిని ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్ అంటారు. పిల్లలు ఈ పరిస్థితికి (ఐజీడీ) వచ్చినట్లు తెలిపే లక్షణాలు ఏంటి? దీనివల్ల పిల్లలపై పడే ప్రభావం ఏంటి? పిల్లలను ఈ డిజార్డర్ నుంచి కాపాడుకోవాలంటే ఏం చేయాలి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

వీడియో గేమ్‌లు, డిజిటల్ గేమ్‌లకు బానిసలుగా మారడమే ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్. దీని వల్ల గేమింగ్ అలవాట్లపై పిల్లలకు నియంత్రణ లేకుండా పోతుంది. గేమ్‌పై తప్ప పిల్లలు మరే ఇతర విషయంపై ఆసక్తి చూపించరు. శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావాలు చూపిస్తున్నా.. గేమ్స్ ఆడటం మాత్రం మానరు. ఇది పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఎంతలా అంటే.. నిర్మల్‌లో 9వ తరగతి విద్యార్థి.. సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లినా.. తాను ప్రతిరోజు 10 గంటల కంటే ఎక్కువగా గేమ్ అడతానని డాక్టర్‌నే బెదిరించేంతగా. పిల్లలు ఈ స్థాయికి చేరుకుంటే.. పరిస్థితి దాదాపు చేయి దాటినట్లే..!

**తల్లిదండ్రులూ.. మేల్కొండి!**

భారత్‌లో 1.3 శాతం నుంచి 19.9 వరకు టీనేజీ పిల్లలు ఈ డిజార్డర్ వల్ల బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. కాలేజీ విద్యార్థుల్లో 5.3 శాతం, టీనేజీ పిల్లల్లో 3.2 నుంచి 4.25 శాతం మంది ఇంటర్నెట్ గేమింగ్ డిజాస్టర్ బారిన పడినట్లు పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకో ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. ప్రపంచవ్యాప్తంగా ఐజీడీ బారిన పడుతున్న పిల్లల్లో భారతీయులే అధికంగా ఉన్నారట. దీన్ని తొలి దశలోనే గుర్తించి.. తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని కేంద్రం ఇటీవల అడ్వైజరీని కూడా జారీ చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**కాగ్నిటివ్ సామర్థ్యాలపై ప్రభావం:**

జ్ఞాపకశక్తి, అటెన్షన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, చదవడం, సెల్ఫ్ కంట్రోల్ లాంటి కాగ్నిటివ్ సామర్థ్యాలపై ప్రభావం చూపిస్తుంది. ఐజీడీ బారిన పడిన పిల్లలు చదవుపై దృష్టి పెట్టరు. హింసాత్మకమైన గేమ్స్ వల్ల పిల్లల్లో అగ్రెసివ్ ఆలోచనలు వస్తాయి. బిహేవియర్ కూడా క్రమంగా అలాగే మారుతుంది.

**శారీరక, మానసిర ఆరోగ్యంపై ప్రభావం:**

ఎక్కువసేపు గేమ్స్ ఆడటం వల్ల కంటిచూపు తగ్గడం, బద్ధకం, చేతులు నొప్పి, ఊబకాయం, మైగ్రేన్లు, నిద్రలేమి, వెన్నునొప్పి వంటి శారీరక సమస్యలు వస్తాయి. గేమ్స్‌కు బానిసైతే.. యాంక్సైటీ, నిద్ర రుగ్మతలు, సామాజిక ఒంటరితనానికి గురవుతారు.

**విద్యలో వెనుకబడటం:**

అధికంగా గేమింగ్ వల్ల చదివేందుకు సమయం దొరకదు, చదవాలన్ని ఇంట్రెస్ట్ కలగదు. దీనివల్ల చదువులో వెనుకబడతారు. పరీక్షల్లో సరైన ఫలితాలు రావు. దీనివల్ల పిల్లలు తమపై తాము నమ్మకం కోల్పోయారు. కేరీర్‌పై కూడా ఇంట్రెస్ట్ తగ్గుతుంది.

**సమాజంతో విడిచిపోయినట్లు ఉండటం..:**

గేమ్స్‌కు బానిస అయినవారు కుటుంబ సభ్యులతో సరిగా మాట్లాడరు. అందరితో కలవరు. తల్లిదండ్రులతో కూడా కమ్యూనికేషన్ ఉండకపోవడం వల్ల రిలేషన్‌షిప్స్ దెబ్బతింటాయి. ఫలితంగా పిల్లలను ఒంటరితనం ఆవహిస్తుంది.

**బిహేవియరల్, బావోద్వేగ పరమైన డిజార్డర్లు:**

ఇంటర్నెట్ గేమింగ్ డిజార్డర్ బారిన పడిన పిల్లలు.. ఒత్తిడికి గురవుతారు.



హైపర్‌యాక్టివిటీ, భావోద్వేగపరమైన సమస్యలు వస్తాయి. ఎమోషన్‌ను నియంత్రించుకోలేరు.

**తల్లిదండ్రులు ఇలా చేస్తే పిల్లలు సేఫ్!**

గేవింగ్ విషయంలో పిల్లలకు కచ్చితమైన నియంత్రణ ఉండాలి. గేమింగ్ సమయంపై పరిమితులు విధించాలి. 2 సంతవ్సరాలు లోపు పిల్లలకు అస్సలు ఫోన్ ఇవ్వకూడదు. 2 నుంచి 12 ఏళ్లలోపు పిల్లలకైతే.. రోజుకు గంట మాత్రమే స్క్రీన్ టైమ్ ఉండాలి. టీనేజీ పిల్లలకు 2 గంటల కన్నా ఎక్కువ స్క్రీన్ సమయం ఉండకుండా చూసుకోవాలి. గేమింగ్ డివైజ్‌లను, కంప్యూటర్లను.. హాలు లాంటి లివింగ్ ప్రదేశాల్లో ఉంచాలి. ఈ పరికరాలతో పిల్లలను ఒంటరిగా గదిలో వదిలేయొద్దు. గేమింగ్ మాత్రమే కాకుండా వ్యాయామం, ఇతరులతో మాట్లాడటం, ఇతర అలవాట్లను ప్రోత్సహించాలి.

# అవినీతి జలగకు స్థానభ్రంశం

- ‘పీపుల్స్‌డైరీ’ కథనాలకు స్పందించిన ఉన్నతాధికారులు
- ఆర్ఐ-1 పీడ విరగడైందని బాధితుల సంబరాలు
- సింగరేణి తాసిల్దార్ కార్యాలయంకు నూతన ఆర్ఐ-1 రాక..!
- దమ్మున్న పత్రిక “పీపుల్స్ డైరీ” అంటూ అభినందనల వెల్లువ
- నిజాలను నిర్భయంగా రాస్తుందంటూ కితాబు

(పీపుల్స్‌డైరీ, ఖమ్మం జిల్లా ప్రతినిధి)




ఖమ్మం జిల్లా సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయంలో అక్రమ వ్యవహారాల్లో దేశముదురుగా పేరుగాంచిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్-1ను ఉన్నతాధికారులు ఎట్టకేలకు బదిలీ చేశారు. తనను ఏ పత్రికా ఏం చేయలేదని, నాకు పెద్దఎత్తున పలుకు బడి ఉందని... సదరు ఆర్ఐ-1 ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో సామాన్యులు, తోటి ఉద్యోగులు పడిన బాధలు అంతా ఇంతా కాదు. ఈ క్రమంలో ‘పీపుల్స్‌డైరీ’ దినపత్రిక అతగాడి ఆగడాలపై వరుస కథనాలు వెలువరించింది. తనపై వచ్చిన కథనాలతో ‘పీపుల్స్‌డైరీ’ ప్రతినిధిపై అక్కసు వెల్లగక్కడమే కాకుండా ఒకానొక దశలో విష ప్రచారానికి సైతం పూనుకుని నన్ను ఎవరూ ఏమీ చేయలేరంటూ రెచ్చిపోయినట్టు తెలిసింది. ఈక్రమంలో మరోసారి “నా దారి వసూళ్ల దారి” అంటూ పీపుల్స్‌డైరీ మరో బలమైన కథనాన్ని ప్రచురించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పాటు అధికార యంత్రాంగం దృష్టికి వెళ్లడంతో అధికారులు తీవ్రంగా పరిగణించి ఆర్ఐ-1ను ఎట్టకేలకు బదిలీచేసి నూతన ఆర్ఐని ఇక్కడికి పంపించారు.

సదరు ఆర్ఐ కొన్నేండ్ల నుంచి సింగరేణి తహసిల్దార్ కార్యాలయాన్ని జలగలా పట్టుకుని సామాన్య ప్రజలను, తోటి ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులు గురిచేయడమేకాక పైసా లేనిదే పని జరగదు అన్నట్టుగా కార్యాలయాన్ని మార్చేశారు. గతంలో బదిలీ జరిగినా రిలీవ్ కాకుండా అధికారుల అండతో ఇక్కడే తిష్టవేసి కార్యాలయాన్ని శాసించడం ప్రారంభించాడు. ఇక తనకు ఎదురులేదని, తాను చెప్పిందే వేదం అన్నట్టుగా తన ప్రవర్తన మారడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈక్రమంలో ‘పీపుల్స్‌డైరీ’ దినపత్రిక ప్రజల పక్షాన రంగంలోకి దిగడంతో సదరు ఆర్ఐ-1కు చుక్కలు కన్పించాయి. వరుస కథనాలతో దూకుడు ప్రదర్శించడంతో ఎట్టకేలకు అధికారులు బదిలీ చేయడంతో స్థానిక ప్రజలు ‘పీపుల్స్‌డైరీ’ పత్రికను అభినందిస్తున్నారు.

పత్రిక వరుస కథనాలు రెవెన్యూ మంత్రి, కమిషనర్ దృష్టికి కూడా వెళ్లడంతో గత కొన్ని రోజులుగా ఆర్ఐ-1 చేతిలో మోసపోయిన, నష్టపోయిన మండల రైతులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డ సమస్య తీరినట్లయింది.

ఆర్ఐ-1 స్థానములో మరొకరిని కేటాయిస్తూ రెవెన్యూ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ-1గా వసీమ్ త్వరలో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా సింగరేణి మండల రైతులు, ప్రజలు, విద్యార్థులు మాట్లాడుతూ... ఇన్ని రోజులుగా ఆర్ఐ-1 చేతిలో మోసపోయి ఆయన చేసే అవినీతి, అక్రమాలకు, ఆగడాలకు అంతులేదని పలువురు అన్నారు. “పీపుల్స్ డైరీ” వరుస కథనాలతో సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయానికి నూతన ఆర్ఐ-1 వచ్చారని ‘పీపుల్స్ డైరీ’ దినపత్రికకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కాగా మాజీ ఆర్ఐ-1 మాత్రం సింగరేణి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని వదలడం లేదు. “పీపుల్స్ డైరీ” పత్రికా కథనానికి అధికారులు వెంటనే ఆర్ఐ-1 ని బదిలీ చేయడం సింగరేణి మండలంలో చర్చనీయాంశముగా మారింది. ఇలాంటి అక్రమ వ్యవహారాలపై పత్రిక సకాలంలో కథనాలు అందించడం పట్ల జిల్లా నుంచి వివిధ వర్గాలు అభినందనలు తెలుపుతున్నాయి.

# బ్యాట్ కోసం వెళ్లి బాలిక హత్య

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాయి. బాలుడు పక్కా పథకం ప్రకారమే బాలిక సహస్రను హత్య చేశాడని.. ఆ తర్వాత తన గురించి ఎవరికి తెలియకుండా.. ఎంతో తెలివిగా వ్యవహరించి తమనే బురిడీ కొట్టించాడని పోలీసులు తెలిపారు. ఇక ఈకేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్‌లు కీలక వివరాలు వెల్లడించారు. సీపీ అవినాష్, డీసీపీ సురేష్ కుమార్‌లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మృతురాలు ఇంట్లో ఉన్న బ్యాట్ దొంగతనం చేయడం కోసమే నిందితుడు వారి ఇంటికి వెళ్లాడని తెలిపారు. నిందితుడైన బాలుడు.. సహస్ర వాళ్ల ఇంట్లో కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ని తీసుకుని బయటకు వస్తుండగా.. అక్కడే కూర్చుని టీవీ చూస్తున్న సహస్ర అతడిని చూసి దొంగా.. దొంగా అని అరిచిందని.. దీంతో కంగారుపడ్డ బాలుడు.. సహస్ర అరుపులు ఎవరైనా వింటే వచ్చి తనను చూస్తారని భయపడి ఆమెను కిందకు తోశాడని తెలిపారు. ఆ వెంటనే తన దగ్గర ఉన్న కత్తితో సహస్రపై విచక్షణారహితంగా దాడి చేసి చంపేశాడని పోలీసులు వెల్లడించారు.

ఆ తర్వాత నేరం కప్పిపుచ్చుకోవడానికి బాలుడు చాలా తెలివిగా వ్యవహరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు వాడిన కత్తిని కడిగి దాచాడని.. అలానే తన టీ షర్ట్‌పై రక్తపు మరకలు పడ్డాయని.. తల్లిదండ్రులకు తెలియకుండా వాటిని కవర్ చేసుకుని ఇంట్లోకి వెళ్లి.. స్నానం చేసిన తర్వాత షర్ట్‌ని వాషింగ్ మెషిన్‌లో వేసినట్లు వెల్లడించారు. ఇక బాలుడి వద్ద దొరికిన లేటర్ ఇప్పుడు రాసింది కాదని.. ఎప్పుడో నెల క్రితం రాశాడని.. పోలీసులు తెలిపారు. విచారణ సందర్భంగా నిందితుడు పోలీసులను తప్పు దారి పట్టించాడని చెప్పుకొచ్చారు.

అయితే బాలుడు కేవలం బ్యాట్ దొంగతనం కోసమే బాలిక ఇంటికి వెళ్లాడని.. డబ్బులు దొంగతనం చేయలేదని పోలీసులు తెలిపారు. అలానే బాలుడు స్కూల్‌కి సరిగా వెళ్లేవాడు కాదని.. యూట్యూబ్, ఓటీటీల్లో క్రైమ్, థ్రిల్లర్ మూవీలు చూసి.. తనదైన లోకంలో ఉండే వాడని.. వాటి ప్రభావంతోనే దొంగతనానికి ప్లాన్ వేసుకున్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద కత్తి,



లేఖ దొరికిందని తెలిపారు. అయితే బాలుడి తల్లి ముందుగానే దీని గురించి నిందితుడిని ప్రశ్నించిందని.. అప్పుడు నిందితుడు నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావని అన్నాడని నిందితుడి తల్లి తెలిపిందని పోలీసులు చెప్పుకొచ్చారు.

# ధర్మస్థల కేసులో బిగ్ ట్విస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు గాను పోలీసులు ఆయనపై చర్యలు తీసుకున్నారు.


మొదట చిన్నయ్య తనను తాను ‘విజిల్ బ్లోయర్’గా పేర్కొంటూ ముసుగు వేసుకుని మీడియా ముందుకు వచ్చారు. ధర్మస్థల ఆలయం సమీపంలో ఉన్న మంజునాథ స్వామి ఆశ్రమంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయని.. వాటికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 100కు పైగా చిన్నారులు, మహిళల మృతదేహాలను తానే స్వయంగా పూడ్చి పెట్టినట్లు చెప్పాడు. ఈ సంచలన ఆరోపణలు రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా కలకలం సృష్టించాయి. ఈ విషయంపై దర్యాప్తు జరపాలని అనేక డిమాండ్లు వచ్చాయి.

ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. %హ×ు% అధికారులు చిన్నయ్యను రోజుల తరబడి విచారించారు. మరోవైపు అతడు చెప్పిన చోట తవ్వకాలు కూడా జరిపారు. ఎన్ని రోజుల పాటు తవ్వకాలు చేపట్టినా అక్కడ ఒక్క మృతదేహం కూడా లభ్యం కాలేదు. మరోవైపు ఆయన చెప్పిన వివరాలకు, వాస్తవాలకు ఎక్కడా పొంతన లేకపోవడంతో.. మరింత గట్టిగా దర్యాప్తు చేశారు. సాక్ష్యాలను మరోసారి పరిశీలించారు. ఈక్రమంలోనే సిఎన్ చిన్నయ్యను అదుపులోకి తీసుకుని విచారించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని ఆరా తీశారు.

ఈ విచారణలోనే చిన్నయ్య చెప్పేవన్నీ అబద్ధాలేనని తేల్చారు. కావాలనే అతడు మాయ మాటలు చెప్పి మొత్తం వ్యవస్థను నమ్మించాడని.. ఇప్పుడు తనకేమీ తెలియదంటూ చేతులు ఎత్తేస్తున్నాడని విచారణ బృందం గుర్తించింది. ఈక్రమంలోనే అతడిని అరెస్ట్ చేసి ఈరోజు కోర్టులో హాజరు పరచంది.

# వైభవంగా రత్నగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర

భీమదేవరపల్లి ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర శనివారం కన్నుల పండుగగా సాగింది.ప్రతి ఏట శ్రావణమాసం చివరి రోజు జాతర జరుగుతుంది.పచ్చని పంట పొలాల మధ్య ఎత్తైన గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.ఒక రోజు మాత్రమే జరిగే స్వామివారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు



చెల్లించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వంగర ఎస్సై దివ్య,ముల్కనూర్ ఎస్సై రాజు, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.జాతరకు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి హాజరై బందోబస్త్ ను పర్యవేక్షించారు.

# మూసీ ప్రక్షాళనకు భారీగా నిధులు

(మొదటి పేజీ తరువాయి)

మెరుగయ్యాయి. ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లోని అనధికారిక నిర్మాణాలను తొలగించి, నదిలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా.. నదికి అందాన్ని తీసుకురావడానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (%ూణదీ%) నుంచి రూ.4,100 కోట్ల రుణానికి ఆమోదం లభించడం ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూర్చింది.

**నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు..**

ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు, వాకింగ్ పాథ్‌లు, పార్కులు, పచ్చని ప్రదేశాలు ఏర్పాటు చేయనున్నారు. మూసీ నీటిలో కలిసే మలినాలు, వరద నీటిని వేరు చేయడానికి ఇంటర్‌సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని ద్వారా నది శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచే అవకాశం ఉంది. రాష్ట్ర అభివృద్ధిలో మూసీ ప్రక్షాళన కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందుతుందని ఆయన అన్నారు. మూసీ శుభ్రతతో నగర వాతావరణం మెరుగవడమే కాకుండా.. పర్యాటక రంగానికి కూడా ఇది కొత్త అవకాశాలను తెచ్చిపెడుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పర్యావరణ నిపుణులు కూడా ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే ఈ శుభ్రత, సుందరీకరణ కార్యక్రమం ద్వారా ప్రజలకు విశ్రాంతి, వినోదం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేలా మారుతుందని వారు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. భవిష్యత్తులో మూసీ హైదరాబాదుకు ఒక ప్రతీకగా నిలుస్తుందని నిపుణుల అంచనా వేస్తున్నారు. వీటితో పాటు.. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# దేశంలోనే ధనిక సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచారు. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యంత తక్కువ ఆస్తులు కలిగిన సీఎంగా జాబితాలో చివరి స్థానంలో ఉన్నారు. మరి మిగతా స్థానాల్లో ఎవరెవరున్నారో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.

గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన తర్వాత ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన అభ్యర్థులు దాఖలు చేసిన అఫిడవిట్లలో పొందుపరిచిన ఆస్తుల వివరాలు ఆధారంగానే అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) ఈ నివేదికను రూపొందించింది. అలా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన చంద్రబాబు నాయుడు ఆస్తుల విలువ రూ. 931 కోట్లకు పైగా ఉంది. ఆ తర్వాత అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ రూ. 332 కోట్లకు పైగా ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. ఇక మూడో స్థానంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ. 51 కోట్లకు పైగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు.

ధనిక ముఖ్యమంత్రులకు పూర్తి విరుద్ధంగా తక్కువ ఆస్తులు కలిగిన ముఖ్యమంత్రుల జాబితా కూడా ఈ నివేదికలో ఉంది. ఈ జాబితాలో మొదటి స్థానంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉన్నారు. ఆమె మొత్తం ఆస్తుల విలువ రూ. 15.38 లక్షలకు పైగా మాత్రమే. ఇది దేశంలోని ముఖ్యమంత్రులందరిలోకెల్లా అత్యంత తక్కువ మొత్తం. 2021 సెప్టెంబర్ 30వ తేదీన జరిగిన భోవానీపోర అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా మమతా బెనర్జీ అఫిడవిట్ దాఖలు చేశారు. దాన్ని ఆధారంగా చేసుకునే ఏడీఆర్ నివేదిక ఈ ఆస్తుల వివరాలు తెలియజేసింది. అయితే 2020-21లో దాఖలు చేసిన ఆదాయం పన్ను రిటర్న్లలో ఆమె కేవలం రూ.15.38 లక్షలు మాత్రమే చూపించారు. ఇక రెండో స్థానంలో జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ. 55.24 లక్షలకు పైగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రూ. 1.18 కోట్ల ఆస్తులతో ఈ జాబితాలో ఉన్నారు. ఇది మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 31 మంది ముఖ్యమంత్రుల ఆస్తుల విలువ రూ.1630 కోట్లు అని నివేదిక స్పష్టం చేసింది.

# వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

అర్థమవుతుంది. అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాకుండా, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. “హైడ్రా ఒక తాత్కాలిక చర్య కాదు.. ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల వరకు ఉండి వెళ్లిపోయేది కాదని స్పష్టం చేశారు. దాదాపు వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) పేరుతో కొందరు ఆక్రమణలు చేసేందుకు ప్రయత్నించారు. వాటిని సాంకేతిక ఆధారాలతో గుర్తించి ఎఫ్‌టీఎల్ సరిహద్దులు ఖరారు చేస్తున్నాం” అని తెలిపారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్న నేపథ్యంలో ఆక్రమణలు పెరుగుతున్నా.. హైడ్రా వాటిని అడ్డుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నాలాలను కూడా అధికారికంగా నోటిఫై చేయడం ప్రారంభమైందని కమిషనర్ వివరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా ప్రజల భద్రత, ప్రభుత్వ భూముల రక్షణే హైడ్రా ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ఈ ఏడాదిలో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. గత ఏడాది కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ హైడ్రా వెనక్కి తగ్గలేదని.. కూకట్‌పల్లి నల్ల చెరువు పునరుద్ధరణ దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. నగరంలో వరదల సమస్య తగ్గించడంలో.. పర్యావరణాన్ని కాపాడడంలో, ప్రజలలో నమ్మకం పెంపొందించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైంది. ఈ ఏడాది బతుకమ్మ వేడుకలను బతుకమ్మ కుంటలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాలను ఇటీవల కమిషనర్ సందర్శించారు. చుట్టూ గ్రీనరీ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## పట్టణ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్

**జమ్మికుంట. ఆగస్టు 23 పీపుల్స్ డైరీ) :** సిబిఐ ఉత్తర్ల ప్రకారము జిల్ల ఎస్పీ ఆదేశానుసారంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో జమ్మికుంట పురవీధుల గుండ పోగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది, జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ముందు వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఉన్నందున ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా రాపిడ్ యాక్షన్ టీం సుమారుగా 60 మంది రావడం జరిగింది, ప్రజలు అందరు సోదరభావంతో పండగలు జరుపుకోవాలని ఎలాంటి అల్లర్లు సృష్టించిన వారి పైన చటపారమైన కేసులు పెట్టి చర్యలు తీసుకుంటమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దేశం కోటి పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, జమ్మికుంట ఎస్ఐ సతీష్, నాగరాజ్,,వీనవంక ఎస్సై తిరుపతి, ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.



# రైతన్నలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు
- తక్షణమే నష్టపరిహారం అందించాలి
- రైతులకు నష్టపరిహారం ఇచ్చేవరకు పోరాడుతాం
- బిఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బడే నాగజ్యోతి



మంగపేట ఆగష్టు 23(పీపుల్స్ డైరీ):గత ఆరునెలల క్రితం మండలంలో భారీ వడగండ్లవాన కారణంగా నష్టపోయినా రైతులను హడావుడిగా నాయకులు, అధికారులు పర్యటించి భరోసా చెప్పారే తప్ప నేటికీ పంట నష్టపరిహారం రైతుకు అందలేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ బాబు మండిపడ్డారు. నియోజకవర్గం ఇన్చార్జి బడే నాగజ్యోతి పార్టీ నాయకులు మరియు స్థానిక రైతులతో కలిసి ఏటూరు నాగారం బూర్గంపాడు రాష్ట్ర రహదారిపై మల్లూరు వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులకు అండగా ఎప్పటికి బి ఆర్ ఎస్ అండగా ఉంటుందన్నారు. నష్టపరిహారం అందించలేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతును రాజుల తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హరిగోశ పెడుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,సహకార సంఘ చైర్మన్ తోట రమేష్,గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవిందానాయక్, జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ ,తుమ్మ మల్లారెడ్డి,భూక్యా జంపన్న,యడ్లపల్లి నర్సింహా రావు, చిట్టీమల్ల సమ్మయ్య, కూర్బన్, చిలకమర్రి రాజేందర్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, సొసైటీ చైర్మన్ కుసుర్ అశోక్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,సొసైటీ వైస్ చైర్మన్ కడబోయిన నరేందర్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, పార్టీ నాయకులు బుట్టో, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ ,మండల యూత్ అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళలు,సోషల్ మీడియా వారియర్స్, యూత్ నాయకులు, రైతులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**చిట్యాల, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జడ్పిహెచ్ఎస్ లో ఎంఈఓ కోడెపాక రఘుపతి ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వనమహోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విధిగా పాఠశాల గృహాలు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తద్వారా ముందు తరాలను కాపాడుకోవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి నీలిమా రెడ్డి కల్పన విజయలక్ష్మి ఉస్మాన్ అలీ సాంబారు రామనారాయణ సుజాత శ్రీనివాస్ శంకర్ ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి మౌనిక బుజ్జమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అస్వస్థతపై అనుమానం

### జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**చిట్యాల, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులు మంచినీరు తాగి అస్వస్థకు గురయ్యారని దీనిపైన జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ భూపాలపల్లి సుభాష్ కాలనీ గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో 13 మంది విద్యార్థులు ఆహారం తిని వాటర్ తాగి అస్వస్థకు గురయ్యారని విద్యార్థులను స్థానిక ప్రిన్సిపాల్ వెంటనే 100 పడకల హాస్పిటల్ తరలించి వైద్యం అందించారు కానీ ఘటన పై కారణాలు ఏమున్నాయి ఎవరు చేశారు అనేదానిపై విచారణ జరిపించి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులు ఎంతటి వారైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లేష్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా సెక్రెటరీ శీలపాక నరేష్ పార్టీ నాయకులు రాజు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు



**చిట్యాల, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలం ఆశీరెడ్డిపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుకటి సదానందం తండ్రి కీర్తి శేషులు ఎలుకటి పోషాలు మృతి చెందగా ఆయన అంతిమయాత్రలో ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ శనివారం పాల్గొని పాడే మోసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ రామ్ రాంచందర్ మాదిగ రేణుకుంట్ల సంపత్ మాదిగ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అంబాల రమేష్ మాదిగ తదితరులు ఉన్నారు.

## కారకులను విధుల నుండి తొలగించాలి

### చైర్మన్ అయిలి మారుతి



**చిట్యాల, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం రోజున ఉపాధ్యాయుల మధ్య గొడవల వల్ల అందులోని ఒక ఉపాధ్యాయుడు నీటిలో మోనో పురుగుల మందు కలపడంతో ఆ విషయం తెలువక ఆ విషపు నీరును త్రాగిన 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే దీనికి కారకులైన వారిని విధుల నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శీలం అనిల్ ఇంచార్జ్ చింత కింది రాజు బల్ల శ్రావణ్ చందు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన మండల నాయకులు



**భీమదేవరపల్లి ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సిపిఐ జాతీయ నాయకులు మాజీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో రాత్రి అమరులయ్యారు. శనివారం భీమదేవరపల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం,కార్మికులు,కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహోనీయుడన్నారు.తన జీవితాన్ని పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,మండల కార్యదర్శి ఆదరి రమేష్,నాయకులు బాలరాజ్,రావుల తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాల (ఆండోల్)గ్రామంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం



**సంగారెడ్డి ఆగస్టు 23 పీపుల్స్ డైరీ :-** అందోల్ మండలం కొట్టాల గ్రామంలో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం - శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ మరియు డా. అరుణ ఆధ్వర్యంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక కార్యక్రమం (PRA) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో RAWEP విద్యార్థులు - కొట్టాల గ్రామంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు మరియు సమస్యలు పటాల ఆధారంగా రైతులకు వివరించడం జరిగింది. వ్యవసాయ రంగంలో భాగంగా గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో విత్తడం జరిగింది అలాగే రైతులకు ఉన్న వనరుల గురించి అలాగే మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో %ఱ=ఎఖ% - సంగుపేట్ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో ఉన్న ఆర్థిక సామాజిక మరియు ప్రస్తుత పరిస్థితుల గురించి తెలుసుకోవచ్చు అని రైతులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ విస్తరణ అంశాలు అనగా ట్రాన్సాక్ట్ వాక్, చపాతీ పటం, సామాజిక పటం, వెన్ దయాగ్రం, సమస్యల చెట్టు, కాలనుగుణం పట్టిక, మాట్రిక్స్ ర్యాంకింగ్ మొదలైన వాటిని విద్యార్థులు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ YP 1- ఆకాష్ , వ్యవసాయ విద్యార్థులు అవినాష్, పండరి, జితేందర్ , రవీందర్ ,అనిల్ ,గ్రామ రైతులు ఎ. విట్టల్,ఎం. మల్లేశం,ఎం.రాజు.కె.కిషోర్ కుమార్,జె. మనయ్య, చంద్రశేఖర్ రెడ్డి శివరాజ్ , మరియు తది తరులు పాల్గొన్నారు.

## ఎక్కువ మంది కలిసి చేసే ఆస్థి సంబంధిత నేరాలను గ్యాంగ్ కేసులుగా గుర్తింపు

**గ్యాంగ్ నేరాలను గుర్తించి, అట్టి వ్యక్తులపై గ్యాంగ్ కేసులు నమోదు చేయండి**

**అధికారులకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలు**




సంగారెడ్డి ఆగస్టు 23 పీపుల్స్ డైరీ :- సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ గ్యాంగ్ కేసులు నమోదు చేయడానికి ముఖ్య ఉద్దేశ్యం అలవాటు పడిన నేరస్తులు, ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ గా ఏర్పడి, వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారని, వీరి నుండి సమాజాన్ని రక్షించాలని, భవిష్యత్తులో తిరిగి ఇలాంటి నేరాలు చేయకుండా నివారించడమే ఈ గ్యాంగ్ కేసుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నూతన చట్టాలను అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర గౌరవ డి.జి.పి జితేందర్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం, గడిచిన 10 సంవత్సరాలలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు కనీసం రెండు నేరాలలో పాల్గొన్నట్లయితే వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించడం జరిగింది. ఈ గ్యాంగ్ కేసులు నాన్ బెయిలబుల్, న్యాయస్థానం ముందు నిందితులకు 7 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా కూడా విధించడం జరుగుతుందన్నారు.

## 15రోజులలో పాత వాటిని తొలిగించి నూతన స్తంభాలను ఏర్పాటుచేస్తా

**కరీమాబాద్, ఆగస్టు 23(పీపుల్స్ డైరీ) :** 40వ డివిజన్ పరిధిలో శితిలావస్థలో ఉన్న పురాతన విద్యుత్ స్తంబాల స్థానంలో నూతన స్తంబాలను ఏర్పాటు చేసి ప్రజల ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరిస్తానని షాంబునిపేట్ ఏ డి. పాలడుగు చంద్రసమౌళి హామీ ఇచ్చారాని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఒక ప్రకటనలో తెలిపారు.

స్తంభాలకు విద్యుత్ వైర్లు ఊగలాడట వలన ప్రజలు ఇబ్బందులు పడ కుండా సమస్యను పరిష్కరిస్తానని శంభునిపేట ఏ డి ఈ పాలడుగు చంద్రమౌళి తెలిపారు. శనివారం రోజున 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవితో కలిసి ఏడిఈ పాలడుగు చంద్రమౌళి, ఏఈ, రవికుమార్, ఏఈ సంపత్, లైన్మెన్ లతో కలిసి డివిజన్లో పర్యటించినరు గత కాలంలో వేసిన ఇనుప స్థంబములు తృప్పుపట్టినవని కొన్ని స్తంభములు వంగినవని విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతున్నవని తరచుగా కరెంట్ సరఫరా నిలిచిపోతుందని కార్పోరేటర్ మరుపల్ల రవి ఈనెల 20వ తారీఖున బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ ఒకటో తారీఖున సబ్ స్టేషన్ల ముందు ధర్నా చేప డుతామని హెచ్చరించడంతో విద్యుత్ అధికారులు స్పందించి శనివారం రోజున ప్రమాధాకరంగా ఉన్న ప్రాంతాలకు విచ్చేసి శితిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలిలించారు. సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపడతామని ప్రకటించగానే అధికారులు విచ్చేసి విద్యుత్ పనులు చేపడతామని తెలిపినందుకు విద్యుత్ అధికారులను కార్పొరేటర్ మరుపల్ల రవి అభినందనలు తెలిపారు. డివిజన్లో పర్యటించిన వారిలో ఏఈ రవికుమార్, ఏఈ దేవరాయ సంపత్, రాజశేఖర్, కోడెం సాంబయ్య, చెరుకు నరేష్, కాంట్రాక్టర్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు

**సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్**

కేసముద్రం ఆగస్టు 23(పీపుల్స్ డైరి ) భారత కమ్యూనిస్ట్ పార్టీ ముద్దు బిడ్డ సిపిఐ మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో ప ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ మాట్లాడుతూ ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి,మీ మరణంతో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయన వారి ఆశయ సాధనకై ప్రతి కమ్యూనిస్ట్ పాటుపడాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఇమామ్ అలీ, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ



**కోహెడ, ఆగస్టు 23( పీపుల్స్ డైరీ) :** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ కోసమై ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ తెలిపారు మట్టి వినాయకులను పూజించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేసి వాళ్ళం అవుతామని ఆయన అన్నారు అందుకని హై స్కూల్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మట్టి విగ్రహాలను తయారు చేసి విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణకు మేలుకొలిపేందుకు ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్టు ఆయన తెలిపారు మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మట్టి వినాయకుల ప్రతిష్ట చేయాలని ఉద్యమంలో ప్రజలు విద్యార్థులు భాగ్యస్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు రేపటి తరానికి మంచి పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ మహా ఉద్యమం చేపడుతున్నట్టు ఆయనే తెలిపారు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం... రైతే రాజు అన్నది కాంగ్రెస్ నినాదం

- బిఆర్ఎస్ కంటి తుడుపు మాటలు మానుకోవాలి
- లక్ష్మణ్ బాబు ఈ డ్రామాలు మానుకో
- మండల పార్టీ అధ్యక్షుడు జై రాంరెడ్డి



**మంగపేట ఆగస్టు 22(పీపుల్స్ డైరీ) :** శనివారం మంగపేట మండల కేంద్రం లో పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించగా కార్యక్రమం ను ఉద్దేశించి మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జై రాంరెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు ఎరువుల సరఫరా రాష్ట్ర ప్రభుత్వం చే కాకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది అని తెలుసుకోవాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రనికి కచ్చితంగా ఎరువుల సరఫరా సకాలంలో చెయ్యాలి అని పార్లమెంట్ ఆవరణలో అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ కి చెందిన 8 మంది ఎంపీలు నిరసన చేశారని గుర్తు చేశారు. మీకు లాగా కేవలం ఓట్ల కోసం రాజకీయం చేస్తూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్నడం తో చిల్లర రాజకీయం చేయడం మానుకోవాలని అదేవిధంగా ధాలువ సీజన్ లో ప్రకృతి విపత్తుతో వచ్చిన భారీ వర్షాల కారణంగాగా పంట నేలపాలు అవ్వడం తో ఆనాడు అగ్రికల్చర్ అధికారులచే పంట నష్టం ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వనికి నివేదిక పంపగా 5 కోట్ల రూపాయలు మంజురు అయ్యాయని కలెక్టర్ ఫండ్ కేటాయించిన వెంటనే లబ్ధిదారులకు మంత్రి సీతక్క చే బాధిత రైతులకు అందించడం జరుగుతుందన్నారు రైతును రాజున చేసేది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ అని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సీఎం గా వున్నప్పుడు లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా రెండు లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్ కాదా అని ప్రశ్నించారు అదేవిధంగా మీ దొర కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం వరి వేస్తే ఉరే అని చెప్పింది మీ పాలనా లో ప్రజా ప్రభుత్వం లో సన్న వడ్లకు ఒక్కో క్వింటా కు 500 రూపాయలు బోనస్ ఇస్తూ సకాలంలో రైతు భరోసా ను ఇచ్చి పెట్టుబడి సాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం మీ నియంత హిట్లర్ పాలన కు విసుగేత్తి ఓడగొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ను కోరుకున్న ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి లో ముందుకు వెళ్తున్న ప్రభుత్వం పైన చిల్లర రాజకీయాలు చేయడం సరైనది కాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం గా వున్నారు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండలఅధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హుసేన్, సీనియర్ నాయకులు.. చందర్లపాటి శ్రీనివాస్,బట్ట రామారావు, పూనెం ప్రశాంత్,మాటూరి నర్సింహారావ్, అహ్మద్ పాషా, తదితరులు హాజరైయ్యారు.

# మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి**




**శాయంపేట, ఆగస్టు 23,(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల్ డిప్యూటీ తహసిల్దార్ జి ప్రభావతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రంనుండి ఆత్మకూరు కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గతంలో కొత్త రోడ్డు నిర్మాణంనానికై రోడ్డుకు ఇరువైపులా ఉన్నమ్మ మురుగు కాలువలను చెడ చెడగొట్టి ఇప్పటివరకు నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటాయి కనక వెంటనే నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం ధరణి ద్వారా పరిష్కారం చేయలేని భూ సమస్యలను కొత్తగా రూపొందించిన భూభారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు గ్రామాలలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విడ్డూరమని గ్రామాలలో కోతులు, కుక్కలు బడికి వెళ్లే విద్యార్థులు, వృద్ధులు ,యువకులపై దాడి చేయడం తో ప్రతీ రోజు ఎంతోమంది గాయపడుతున్నారని కోతులను, కుక్కలను జంతు సంరక్షణశాలకు తరలించాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి 20 నెలలు దాటినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే కాలాన్ని వెల్లదీస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడేపాక స్వరూప,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవికిరణ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బత్తుల రవి, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శి మేకల సుమన్, మండల కోశాధికారి కుక్కల మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్, భూత్ అధ్యక్షులు కదారి చంద్రమౌళి, పైడిమల్ల సుధాకర్, మంద మధు, కన్నెబోయిన రమేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గంధసిరి బొందయ్య గౌడ్‌కి నివాళులర్పించిన చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం,ఆగస్టు 23 (పీపుల్స్ డైరి)** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు ఉన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ అబద్దాలు మాట్లాడటం మానుకోవాలి

**బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి పృథ్వి రాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మంత్రి పొన్నం ప్రభాకర్ అబద్దాలు మాట్లాడటం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృధ్విరాజ్ గౌడ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ నెలకొకసారి చుట్టపు చూపు వలె భీమదేవరపల్లి మండలానికి వచ్చి ఏదో ఒక గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలు పెట్టుకుని కేంద్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. నిన్న వీర్లగడ్డ తండాలో గ్రామపంచాయతీ కట్టించింది కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రజలను మభ్యపెడుతున్నారు. కొత్తకొండ నుంచి అక్కన్నపేట వరకు జరుగుతున్నటువంటి డబుల్ రోడ్డు కూడా కేంద్ర ప్రభుత్వం కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చొరవతోనే జరుగుతుంది. భీమదేవరపల్లి మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు కట్టిస్తుంటే ఇందిరమ్మ కమిటీ లను ముందు పెట్టి నిరుపేద ప్రజలకు ఇల్లు రాకుండా చేశారన్నారు. గ్రామాగ్రామాన ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లోనే గ్రామ కార్యదర్శులు అప్లికేషన్ పెడుతున్నారు.ఎక్కడ బీజేపీకి పేరు వస్తుందో అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్దాలు ప్రజలకుచేప్తున్నారన్నారు. యూరియా ఒక్క తెలంగాణ రాష్టానికి మాత్రమే ఇబ్బంది లేదు.కేంద్ర ప్రభుత్వం యూరియా ఇస్తలేదు అని అబద్దాల ప్రచారం మానుకోవాలి.దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉంది. విదేశాలనుండి కొన్ని ఇబ్బందుల కారణంగా రాలేకపోయింది.ఒక యూరియా బస్తా పై 2200 సప్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది అని రైతులు గమనించగలరు. భారతీయ జనతా పార్టీ %బాజ.పా.దీజ% మైనార్టీ రిజర్వేషన్ లకు సానుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అబద్దాల ప్రచారం ప్రజలు నమ్మకూడదు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ సురవరం మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటు

**హుస్నాబాద్, ఆగస్టు 23, (పీపుల్స్ డైరీ) :** కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు పోరాటా యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం రాష్ట్ర ప్రజలకు తీరని లోటు కామ్రేడ్ సురవరం విద్యార్థి దశ నుండే విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలని పోరాటం చేసిన నాయకులు కమ్యూనిస్ట్ పార్టీ అనుబంధం విద్యార్థి సంఘము అయినా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏ ఐ ఎస్ ఎఫ్) లో చేరి అంచెలు అంచలుగా ఎదిగి ఏ ఐ ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా పనిచేసి కమ్యూనిస్ట్ పార్టీ లో చేరి రాష్ట్ర ప్రజల కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించినాడు కమ్యూనిస్ట్ పార్టీ లో జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎదిగి జాతీయ స్థాయిలో కమ్యూనిస్ట్ పార్టీ ని బలోపేతం చేసిన నాయకులు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు గా ఎన్నికై ఆ జిల్లా లోని ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినాడు ఒక మంచి నిజాయితీ గల నాయకున్ని కోల్పోవడం ప్రజలకు తీరని లోటు కామ్రేడ్ సురవరం పేద ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికి మరువని అని తెలుపుతున్నాము. అని అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ అధికార ప్రతినిధి ప్రగాఢ సంతాపం తెలియజేసారు.



## సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ ప్రజలకు సిపిఐ పార్టీకి అత్యంత తీరనీలోటు

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**

**హుస్నాబాద్, ఆగస్టు 23, (పీపుల్స్ డైరీ) :** నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ ప్రజలకు సిపిఐ పార్టీ కి అత్యంత తీరనీలోటు ఆయన ఆశయాల సాధనకు ప్రజలు సిపిఐ ప్రజా పోరుబాటలో కదిలి, కలిసి రావాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని గడిపె మల్లేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి సిపిఐ మాజీ ఎఐవైఎఫ్ నాయకులు పెందోట లక్ష్మనాచారి, సిపిఐ మండల నాయకులు తదితరులు పాల్గొని సురవరం సుధాకర్ రెడ్డి ఫోటో కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## హేమాచల క్షేత్రాన్ని దర్శించుకున్న మాజీ డీజీపీ





**మంగపేట, ఆగస్టు 22 (పీపుల్స్ డైరీ) :** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని తెలంగాణ మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ముందుగా అలయ సాంప్రదాయ ప్రకారం అలయ అర్చకులు కార్యనిర్వాహణాధికారి మహేష్ దేవస్థానం ఆలయ చైర్మన్ సురేష్ స్వాగతం పలికారు అనంతరం గర్భాలయంలో స్వామి వారి కి గోపినాథ్ రెడ్డి దంపతుల పేరిట అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అర్చకులు అందచేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి మహేష్ అలయ అర్చకులు మంగపేట, ఏటూర్ నాగారం ఎస్ ఐ లు మరియు పోలిస్ సిబ్బంది అలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజల ఇబ్బందిని చూసి తల్లడిల్లిన ట్రాఫిక్ సీఐ

**తానే సొంతంగా రోడ్డు మరమ్మతు చేయించడంతో జనం కృతజ్ఞతలు**







**కేయూ. ఆగస్టు 23(పీపుల్స్ డైరీ ) :** ఇటీవల కురిసిన భారీవర్షానికి కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డబ్బాల స్టేజి వద్ద ప్రధాన రహదారి బొందలమయం అయినప్పడికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించకపోవడం తో ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి స్పందించారు. పతిరోజు ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను చూడలేక తానే స్వయంగా ముందడుగు వేసి బొందలుగా మారిన రోడ్డును రేడిమిక్స్ సహాయం తో వర్షానికి పాడైపోయిన ప్రధాన రోడ్డులను మెరుగుపరిచినారు. హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి ప్రజలపట్ల చూపిన ప్రేమకు ప్రజలు తనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వకర్మ జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



**పీపుల్స్‌డైరీ–హనుమకొండ :** శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో నిర్వహించే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషిచేసిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ సలహాదారులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సలహాదారులు డాక్టర్ వలబోజు మోహన్ రావు, తుమ్మనపల్లి పూర్ణచందర్, కో చైర్మన్ అద్దంకి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 21న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9640771008 నెంబర్ లో సంప్రదించలన్నారు.

## అంగన్వాడీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక




**గోవిందరావుపేట, ఆగస్టు 23, (పీపుల్స్ డైరీ** ములుగు జిల్లా అంగన్వాడి టీచర్స్ అండ్ హేల్పర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం గోవిందరావుపేట మండలం పసర పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ఎన్నిక జరిగింది. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులు గాదె సరోజన, ప్రధాన కార్యదర్శి కే సమ్మక్క, కోశాధికారి రుద్రమదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పద్మారాణి,వెంకటరమణ,ధనలక్ష్మి ,నరసమ్మ, సహాయ కార్యదర్శిలు పార్వతి, రుక్మిణి, లక్ష్మి, సరిత, లక్ష్మి నరసమ్మ. కమిటీ సభ్యులు మోక్ష రాణి, ప్రేమకుమరి,రేణుక, సరిత, రమ,భాగ్యలక్ష్మి, సూరమ్మ,సడాలు ,సుజాత, జ్యోతి,మల్లికార్జున, రమ, భవాని, రాజమ్మ, శోభ, రత్నకుమారి, విజయలక్ష్మి, సరిత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చల్లూరులో పోలీస్ కవాత్

**వీణవంక ఆగస్టు 23( పీపుల్స్ డైరీ)** మండలంలోని చల్లూరు గ్రామంలో కరీంనగర్ సీపీ గౌష్ ఆలం యొక్క ఆదేశాల మేరకు రానున్న గణేష్ నవరాత్రులు, దుర్గ మాత నవరాత్రులు రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆర్ ఏ ఎఫ్ కు చెందిన 30 మంది, కరీంనగర్ కమిషనరేట్ ఎస్ ఏ టీ 15 మంది, 20 మంది లోకల్ పోలీస్ సిబ్బంది కలిసి కవాతు లో పాల్గొన్నారు. ఈ కవాతు ను ముఖ్య అతిధి గా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ ప్రారంభించగా ఆర్ ఏ ఎఫ్ నుండి డిప్యూటీ కమాండెంట్ టీపీ భగీల్ వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి జమ్మికుంట ఎస్సై నాగరాజు ఇల్లందుకుంట ఎస్సై క్రాంతి మండల ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు విద్యార్థులు ఇట్టి కవాతు లో పాల్గొని కవాతు ను విజయవంతం చేసారు



# కళాశాలల్లో ముఖ గుర్తింపు హాజరు ప్రారంభం!

## జిల్లా వ్యాప్తంగా 2,263 విద్యార్థులకు అమలు - డిఐఈఓ డాక్టర్ జి.శ్రీధర్ సుమన్



**మట్టెవాడ, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం నుండి ముఖ గుర్తింపు హాజరు (ఫేస్ రికగ్నెషన్ సిస్టమ్) హాజరు పద్ధతి అమలు ప్రారంభించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ తెలిపారు. శనివారం హాజరు రిజిస్ట్రేషన్, హాజరు తీసుకొనే విధానాన్ని రంగశాయిపేట, కృష్ణాకాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డిఐఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ముందస్తుగా తమ మొబైళ్లలో "గూగుల్ ప్లే స్టోర్" నుండి టీజీబీఐఈ-ఎఫ్ ఆర్ఎస్ ఆప్ ఇన్ స్టాల్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొని రోజువారీ కళాశాల ప్రాంగణంలోనే హాజరు నమోదు చేసుకోవాలి. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 1242, ద్వితీయ సంవత్సరం 1021 విద్యార్థులు మొత్తం 2,263 విద్యార్థుల హాజరు రోజువారీగా నమోదు చేయనున్నారు. విద్యార్థుల హాజరు ఉదయం, సాయంత్రం రెండుపూటలా నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విధానంతో విద్యార్థుల హాజరు మెరుగుపడుతుందని, తల్లిదండ్రులకు సకాలంలో సమాచారం అందనుందని డిఐఈఓ ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24, 25 తేదీల్లో మెగా రక్తదాన శిబిరం




**మట్టెవాడ, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసే అవకాశం మనకు లభిస్తుందని బ్రహ్మకుమారి సవిత అన్నారు. విశ్వ బంధుత్వ దినోత్సవం రాజయోగిని ప్రకాశమణి దాది 18వ పుణ్యస్మృతి సందర్భంగా ఈనెల 24,25 తేదీల్లో ఆదివారం, సోమవారం రెండు రోజులు శివనగర్ లోని బ్రహ్మకుమారి విశ్వశాంతి భవన్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారి సవిత వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్, అలాగే రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ వారు తమ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు ప్రజలు పాల్గొనాలని సవిత కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బి.కె.సవితతో పాటు బి.కె.కల్పన, బి.కె.శ్రీదేవి, బి.కె.విమల, బి.కె.సుధాకర్, బి.కె.శశిధర్, బి.కె.పొన్న హరినాథ్, బి.కె.కల్వ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్ఐ సమావేశం




**మొగుళ్ళపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా వివిధ గ్రామాలలో వినాయక ప్రతిష్ట మండపాలను నిర్వహించే కమిటీ సభ్యులను ఎస్సై బొరగల అశోక్ స్థానిక పోలీస్ స్టేషన్ లోనికి ఆహ్వానించి పలు సూచనలు చేశారు. వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు పాటించాల్సిన నియమ నిబంధనలు గురించి వివరించి సూచనలు ఇచ్చారు. గణేష్ విగ్రహాలను ప్రతిష్టించుటకు పోలీసు ఇచ్చిన లింక్ నందు లాగిన్ అయ్యి ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలి మండపాల వద్ద అనుమతించిన పరిమితిలోనే లౌడ్ స్పీకర్ల సౌండ్ ఉంచాలని. రాత్రి 10 గంటల తర్వాత బిగ్గరగా సాంగ్స్ ప్లే చేయరాదని. చుట్టుపక్కల వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించరాదని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి పర్మిషన్ తీసుకోవాలి. రహదారులను, రోడ్లను మూసివేసే విధంగా మండపాలను రోడ్లకు అడ్డంగా పెట్టరాదు. మండపం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. మండపం వద్ద ప్రతిరోజు ఒక కమిటీ మెంబర్ రాత్రి సమయంలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి. ట్రాఫిక్ నియమాలను పాటించాలి. పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. విగ్రహ ప్రతిష్ట, నిమజ్జన తేదీలను,సమయాలను ఖచ్చితంగా నిర్ణయించుకొని పోలీస్ వారికి తెలియజేయాలి. వేడుకలు సామరస్యపూర్వకంగా జరిగేలా చూడాలి. ఏ విధమైన వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద డీజే లకు అనుమతి లేదు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటన జరిగినా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలి మొగుళ్ళపల్లి ఎస్సై బి.అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కాంగ్రెస్ విఫలం

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి

**గణపురం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ఇది రైతు ప్రభుత్వం కాదు... రాక్షస ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్వాకం కారణంగా పొలంలో ఉండాల్సిన రైతులు ఎరువుల దుకాణాల ముందు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ రైతులు ఎరువుల కోసం క్యూ లైన్లు కట్టిన దాఖలాలు లేవని అన్నారు. యూరియాపై ప్రభుత్వ సమీక్షలు లేకపోవడం, కేంద్రం, రాష్ట్రం మధ్య కొరవడిన సమన్వయం మూలంగా రాష్ట్రంలో ఇప్పుడు యూరియా, డీఏపీ కొరత ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం ఎరువుల కొరత రాకుండా ఏప్రిల్, మే నెలలో ఉత్తరాది రాష్ట్రాల్లో డిమాండ్ లేని సమయంలోనే నోడల్ ఏజెన్సీ మార్క్ఫెడ్కు ఆర్థిక సహాయం అందించి జూన్ నెల నాటికి 3 నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నులు, డీలర్ల వద్ద మరో 3 లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండేలా చూసుకునేదని గుర్తు చేశారు. అదే నేడు ప్రభుత్వ సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమని ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచల రవీందర్, నాయకులు బైరగాని కుమార స్వామి, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆటో ట్రాలీ డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి!

## ముక్కెర రామస్వామి డిమాండ్




**మట్టెవాడ, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ రంగం నాయకుడు ఎండి.మహబూబ్ పాషా నాయకత్వన వరంగల్ చార్బౌలి నోబుల్ ఫంక్షన్ హాల్లో ఎండి.మదర్, ఎంఏ.సలాం అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్, ఏఐసిటియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల వరకు రవాణా రంగంలో ప్రధానంగా ఆటో ట్రాలీ, టాక్సీ, గూడ్స్, స్కూల్ బస్సులు వంటి వాటిలలో కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా ఉన్నత చదువులు చదువుకొని పీజీలు డిగ్రీలు చేసి ఉద్యోగం లేక జీవనోపాధి కోసం స్వయం ఉపాధి వెతుక్కొని జీవనం కొనసాగిస్తున్నారు. అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లాలో 40 వేల మంది ఆటో కార్మికులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. రవాణా రంగాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింప చేయాలని, తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని, మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4,500 పెన్షన్ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి క్రమక్రమంగా కోల్పోతున్నారని రోజంతా కష్టపడి పనిచేసిన రూ.300 చేతికి రావడం లేదని కుటుంబాలను పోషించుకోలేక అప్పుల పాలై దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎం.వి యాక్ట్ ముందుకు తీసుకురావడం మూలంగా కార్మికులకు ఎనలేని నష్టం వాటిల్లుతోందన్నారు. తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులకు చలాన్లు, పెనాల్టీలు, జైలు శిక్షలు వేయకుండా కార్మికులకు ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఐసిటీయు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ మహాసభ అనంతరం 33 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి.మదర్, ఉపాధ్యక్షులుగా సూరి, డి.రమేష్, లతీఫ్ బాబు, సంపత్, రహమతుల్లా, ప్రధాన కార్యదర్శిగా తాటికా యలరత్నం, సహాయ కార్యదర్శులు దస్తగిరి యాకయ్య, రాము, ముస్తఫా, పాషా, బిక్షపతిలను ఎన్నుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి 200 మంది ఆటో కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, రాజు, నాగరాజు, వహీద్, కొత్తపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ప్రతిమలను పూజించండి!




**మట్టెవాడ, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ):** పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్, కమిషనర్ చాహాత్ బాజ్ పాయిలు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను మెప్మా ఆర్.పి.లు, ఎస్.హెచ్.జిలు, బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మేయర్ సుధారాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా బల్దియా ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించే మట్టి వినాయకులను మెప్మా, బల్దియా సిబ్బందికి పంపిణీ చేస్తున్నామని,ఈ సంవత్సరం సుమారు 50 వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అన్నారు. పర్యావరణాన్ని పరిర క్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శంగా నిలవడానికి బల్దియా తరపున ఆర్.పి.లు, ఉద్యోగులు, సిబ్బందికి మట్టి విగ్రహాలను అందచేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్‌లలో మట్టి వినాయక ప్రతిమలను అందచేయ డం జరుగుతుందని తెలిపారు. చెరువులో నిమజ్జనం చేసిన మట్టి విగ్రహాల వల్ల చెరువు నీరు కలుషితం కాకుండా ఉంటాయని తెలిపారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పిఓపి కు బదులు కాలుష్య రహిత మట్టి విగ్రహాలను పూజించే విధంగా ఎస్ హెచ్ జిలు, మహిళలలో చైతన్యం కల్పిస్తూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిహెచ్ఓ రమేష్, సి.ఎం.హెచ్.ఓ రాజారెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, ఉప కమిషనర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచలింగాల శివాలయంలో భక్తుల పూజలు

**ఆత్మకూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** భారతదేశంలోని అరుదైన ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయంలో శ్రావణ మాసం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతులకు విశేష పూజలను పంచ అమృతాలతో అభిషేకాలను వేద పండితులు వచ్చునూరు శ్రవణ్ శర్మ వేదమంత్రోచ్చరణలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి పంచ అమృతాలు, రకరకాల పండ్లు రకరకాల పుష్పాలతో ప్రత్యేక అభిషేకాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించి శ్రీ శివపార్వతుల అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. భక్తులందరికీ ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి శాల్వాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించారు. పంచలింగాల శివాలయం నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పలకల మంజుల, మండల కిసాన్ సెల్ రైతు కన్వీనర్ రేవురు జయపాల్ రెడ్డి, ఆలయ కమిటీ కార్యదర్శి పొగాకుల ప్రభాకర్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన డాక్టర్ శేషు




**హసన్‌పర్తి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** స్థానిక సంస్థలలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశం పై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఒక నివేదిక అందజేశారు. స్థానిక సంస్థల లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందిం చిన బిల్లులో ఉన్న లోపాలు రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న అడ్డంకులు సవాళ్లు సమస్యలను రిజర్వేషన్లు సాధించడానికి ఉన్న మార్గాలను నివేదిక ద్వారా కమిషన్ చైర్మన్‌కి అందజేశామని డాక్టర్ శేషు తెలియజేసినారు.తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతోనే 69 శాతం రిజర్వేషన్ సాధించా యనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వే షన్లు సాధించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినారు. రిజర్వేషన్ల సాధనలో ఒక సుదీర్ఘ చట్ట రాజ్యాంగ న్యాయ ప్రక్రియ ఇమిడి ఉందని డాక్టర్ శేషు అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ఎంబిసి కార్పొరే షన్ తరహాలోనే సంచార జాతుల కార్పొ రేషన్ ఏర్పాటు చేసే విధంగా కమిషన్ ప్రభు త్వానికి సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడు తూ రిజర్వేషన్ల సాధనకి ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించు కొని రిజర్వేషన్ల సాధనకి కమిషన్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# స్థానిక ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం

## బీఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి



**ఆత్మకూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారని ఆత్మకూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేదాకుల సంజీవరెడ్డి అన్నారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట, నీరుకుల్లా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జిల్లపెల్లి సుధాకర్, నీరుకుళ్ల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వంగేటి వేణుల అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన,సంక్షేమ పథకాలు ధర్మారెడ్డి చేసిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితు లను చూసి స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ప్రజలు గమనిస్తున్నార న్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ ఏఎంసి చైర్మన్లు బొల్లబోయిన రవియాదవ్, కాంతాల కేశవరెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీగౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లనిస్తాం : ఎమ్మెల్యే గండ్ర






**గణపురం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు అన్నారు. శనివారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ ఎంపీపీ వీడిదినేని అశోక్, ఓరగంటి కృష్ణ, జిల్లా అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ విభేదాలతో పిల్లలను ఇబ్బందులు పెడుతారా?

## పిల్లల మీద ప్రయోగిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం కలుషిత మంచినీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు ఆ నీటిని తాగి అస్వస్థత`కు గురయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలు గా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనం తరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు. సంబంధిత ఉపాధ్యా యులను, వంట మనిషిని సస్పెండ్ చేయడంతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు సత్యనారా యణ రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారి న పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవా లన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని, పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొగుల్లపల్లి మండలంలోని కొరికిషాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎస్వో విభేదాల కారణంగా విద్యార్థుల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కూడా చర్యలు తీసుకుం టామని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యా యుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యా యులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్‌ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. 24 గంటలు నిరంతరాయ వైద్య సేవలు అందించాలని, వైద్యుల పర్యవేక్షణ ఉండా లని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బాను తనిఖీ చేసిన డాక్టర్ అనూష

**గణపురం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌ను శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష అకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ లోని వంటశాలను పరిశీలించారు. చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులకు పెడుతున్న ఆహా రాన్ని నాణ్యమ్కెనదిగా ఉండాలని, పరిశుభ్ర మైన నీరు తాగడానికి ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా ఇబ్బంది వస్తే ఆసుపత్రికి వచ్చి, మందులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక, సూపర్వైజర్ రాజేశ్వరి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వివరాలు తప్పనిసరి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

### వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజల భద్రత, శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు విలేకరులకు తెలిపారు. మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీసు శాఖ వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మండపాల సమాచారం పోలీసుల వద్ద ఉంటే అత్యవసర పరిస్థితు ల్లో సహాయం చేసేందుకు సులభంగా ఉంటుందని తెలిపారు. మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారాన్ని, వదంతులను నమ్మరాదు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.



## మాట నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

### హర్షం వ్యక్తం చేసిన ముస్లిం పెద్దలు

**ఏటూరునాగారం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ఎన్నికల సమయంలో ఏటూరునాగారం మైనారిటీ ముస్లింలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేయిస్తానన్న మంత్రి సీతక్క తన మాటను నిలబెట్టుకున్నారని ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక కోటి యాభై లక్షల రూపాయల తో మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేశారు. మండలం లోని ముస్లిం మైనారిటీ లకు ఒక కోటీ యాభై లక్షల రూపాయల తో మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మంజూరి చేశారు. దీంతో ముస్లిం సోదరులు ,జామ మసీదు కమిటీ స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తోందని, ఏటూరు నాగారం లో మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు కోటి యాభై లక్షల రూపాయలు మంజూరి చేసిందని సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారికి ముస్లిం సోదరులందరూ సీతక్క ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతున్నామని అఫ్జల్ పాషా అన్నారు. గతంలో సీతక్క ఏటూర్ నాగారం ఈద్గా వద్ద 5 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేయించారని, గతంలో చిన్నబోయిన పల్లి వద్ద మసీదుకు గోడ నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు మంజూరి చేయించారని, ముస్లిం సోదరులందరూ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినట్లు అఫ్జల్ తెలిపారు. ఈ కార్యక్రమంలోజామా మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,ఉపాధ్యక్షుడు రజాక్ కోశాధికారి సుజాయుద్దీన్ సర్కార్ ముస్లిం పెద్దలు ఖాజా, వాజిద్,చాంద్, ఖలీల్, గీయ, ఎండి.సలీంఖాన్, ఎండి.అయూబ్ ఖాన్, ఎండి.వలి, ఎండి.సుల ేమాన్, ఎండి.అబ్దుల్లా, ఎండి.రిజ్వాన్, గౌస్, ఎస్‌డి.అన్వర్, .సద్దాం, ఎస్.కె.బాబ, ఎండి.ఫక్రొద్దీన్, ఎస్ డి.షఫి, ఎండి, ఖాజహుస్సేన్, ఎండి.రాజ్ మహ్మద్. ఎస్ డి.ఖలీల్, ఎస్ బి.రహెమాన్. మహెమూద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను రోడ్లమీద నిలుపవద్దు



**ఏటూరునాగారం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లాలోని వెంకటాపురం, మంగపేట, వాజేడు మండలాలలో ఇసుక రీచ్‌లో నడుస్తున్న లారీలకు ప్రత్యేక పార్కింగ్లు ఏర్పాటు చేయాలని, ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ కి సిపిఎం పార్టీ ములుగు జిల్లా బృందం శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్లు లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయింపు చేయాలి. లారీల పార్కింగ్ విషయమే ఎస్పీ ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలి. ఇసుక లోడింగ్ కు రోజువారి ఒక క్వారీకి 60 లారీలకు మాత్రమే డీడీలు అవకాశం కల్పించాలి విచ్చలవిడి పద్ధతిని అదుపు చేయాలి. ములుగు జిల్లాలో మంగపేట. ఏటూరు నాగారం. వెంకటాపురం. వాజేడు మండలాలలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ ఇసుక ర్యాంపుల నిర్వహణ వలన రోడ్లు గుంతల మయం అవ్వడంతో పాటు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి రవాణా కు అనేక ఇబ్బందులు అవుతుంది. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్న , ఉద్యోగస్తులు ఆఫీసుకు వెళ్లాలన్న అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సు హాస్పిటల్స్ కి వెళ్లాలన్న లారీలు రోడ్లమీద నిలుపుదల చేయడంతో దారి లేక నానా అవస్థలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లోడింగ్ కు రోజువారి పరిమితి లేకపోవడంతో 100 లాది లారీలకు డీడీలు తీసుకొని రోడ్ల మీదికి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు మీద ఇసుక లారీలను లేకుండా చర్యలు తీసుకో వాలి పార్కింగ్ విషయంలో జిల్లా ఎస్పీ ఆదేశాలను అమలు చేయాలి. ప్రజలకు ఇబ్బంది లేకుంట చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గ్యానం వాసు, ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి, బి కృష్ణబాబు, దేవయ్య, ఎల్పి ముత్యాలు నాయకులు బి నరేష్, బి స్వామి, నర్సింగరావు, రవితేజ పాల్గొన్నారు.

## నిరాహార దీక్షలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**కమలాపూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ లో యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనం అరికట్టడం కోసం రాహుల్ గాంధీ దీక్షను పెద్ద ఎత్తున ముందుకు తీసుకు పోవడం కోసం తమ వంతు కృషి చేస్తామని ముందుకు వచ్చిన కమలాపూర్ యువజన కాంగ్రెస్ నేతలు దీనికోసం మద్ధతుగా నిరాహార దీక్షలో పాల్గొన్న కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ బస్సును ప్రారంభించిన మంత్రి సీతక్క




**ఏటూరునాగారం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు ఆవరణలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మినీ బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ మినీ బస్సు వైద్య విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయనైనదని, దీనిని సద్వినియోగము చేసుకోవాలని వైద్య విద్యార్థులు బాగా చదవాలని ములుగు వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, సమాజానికి మంచి సర్వీసు ఇవ్వాలని, పేద ప్రజలకు సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందిస్తూ ప్రజల అభిమానాన్ని వైద్యులు చురీరగుణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణ కుమారి, వైస్ ప్రిన్సిపాల్, నర్సింగ్ ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి మెడికల్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, వైద్య, నర్సింగ్ కళాశాల, ఫ్యాకల్టీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆయనకు కొంచమైన ఇంగీతజ్ఞానం లేదా?



**హసన్‌పర్తి, ఆగస్ట్ 23 (పీపుల్స్ డైరీ) :** ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే యూరియాను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని రైతులను తప్పుదోవ పట్టించడం పట్ల ఆయనకు కొంచమైనా ఇంగీత జ్ఞానం లేదా అని హసన్‌పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి ప్రశ్నించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంలో రావలసిన ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నులు బదులుగా ఇంకొక 50 వేల మెట్రిక్ టన్నుల యూరియ ఇప్పించినట్లు తెలిపారు. జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్‌తో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడి హసన్‌పర్తి పెద్ద మండలం అయినందుకు యూరియా ఎక్కువ సరఫరా చేసేందుకు సహకరిస్తున్నారు కచ్చితంగా ప్రతి ఒక్క రైతుకు అదేవిధంగా చర్యలు తీసుకుంటాం ఎవరు అధైర్య పడొద్దు అని అన్నారు. కేంద్ర మంత్రులుగా బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టి తెలంగాణకు రావలసిన పది లక్షల టన్నుల యూరియాను ఇవ్వకుండా నాలుగు లక్షల 50 వేల టన్నుల యూరియాను ఇవ్వడం వల్ల యూరియా కొరత ఉందని, ఉత్తర భారతదేశానికి యూరియా పూర్తిస్థాయిలో సప్లై చేసి దక్షిణా భారతదేశానికి మనకు ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, హసన్ పర్తి మండల అధ్యక్షులు రెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ మరియు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేలపల్లి తిరుపతి, వంగపాడు పిఎసిఎస్ చైర్మన్ మెరుగు రాకేష్ గౌడ్, పెగడపల్లి పిఎసిఎస్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, హసన్ పర్తి మండల కిసాన్ సెల్ వట్టే శ్రీనివాస్ రెడ్డి, హసన్ పర్తి మహిళా మండల అధ్యక్షురాలు జోరుకపూల, తోకల లక్ష్మారెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, మదన్ గౌడ్, శ్రీరామ్, బండ రత్నాకర్ రెడ్డి, గొర్రె కిరణ్ కుమార్, భూక్య రాజ్, చరణ్, సురేందర్, స్వాతి, సునీల్, బిగుల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ పేరుతో భూమి రిజిస్ట్రేషన్

### అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న కొడుకుపై వృద్ధురాలి పోరాటం

**నల్లబెల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** వృద్ధాప్య పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించి కన్నతల్లి పేరు మీద ఉన్న భూమిని తన భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో మోసపోయిన తల్లి తన భూమి కోసం పోరాటం చేస్తున్న సంఘటన మండలంలోని రుద్రగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దు నూరి సూరమ్మ కు గ్రామ శివారులో ఎకరం 10 గంటలకు భూమి ఉంది.తన రెండవ కుమారుడు యుగంధర్ తల్లికి వృద్ధాప్య పెన్షన్ ఇస్తానని చెప్పి తన భార్య పేరు మీద కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన అధికారులు ఎవరూ పట్టించు కోవడంలేదని తనకు న్యాయం జరిగే వరకూ బస్టాండ్ ఆవరణలోనే నిరసన వ్యక్తం చేస్తానని వృద్ధురాలు బరువెక్కిన హృదయంతో వాపోయింది. విషయం తెలుసుకున్న దళిత సంఘం నాయకులు పరికి కొర్నెల్, రవీందర్, అరుణ్ కుమారులు ఉన్నతాధికారులు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

**ఏటూరునాగారం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో శనివారం మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఏటూరునాగారం ఎమ్మార్వోకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల అబద్ధాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చగా పోగా కనీసం మండలం లో ఉన్నటు వంటి సమస్యలు దొడ్ల కొండాయి వంతెన నిర్మాణం, చల్పాక ఎల్సెట్టిపల్లి వంతెన నిర్మాణం చేయాలి, ఏటూరు నాగారం కరకట్ట మరమ్మతులు చేయాలి, హిందువులను మతమార్పిడి చేస్తున్నారు. మతం మారిన వారికి క్రిస్టియన్ గా సర్టిఫికెట్ లు ఇవ్వండి. భారీ వర్షాలకు ఇసుక మేటలు వేసి కొట్టుకుపోయిన వరి రైతులకు నష్టపరిహారం చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ భూక్య జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణకరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్, జిల్లా నాయకులు జాడి వెంకట్, నగరపు రమేష్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇక మహాలక్ష్మి, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్, స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య, మండల కార్యదర్శి ఈర్ప వడ్ల జగన్, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, పడిదల సురేందర్, వల్స రంజిత్, వల్స రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## స్కూల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

**హుజురాబాద్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గల అప్పర్ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న 68 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మధురమ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ,పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ, టాలెంట్ టెస్టులు నిర్వహించి నగదు ప్రోత్సాహాలు అందించడం అభినంద నీయమని తెలిపారు, విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్ కిరణ్ మై, సిఆర్పి మాదం రవిబాబు, ఉపాధ్యాయులు వి. తిరుపతిరెడ్డి, ఎం బిక్షపతి,బి. భవాని,సహిదా సల్మా, సిహెచ్ సౌజన్య, యాసీన్ బేగం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమాదేవి, రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .స్వాములతో అనుసంధానంగా శ్రావణ శుక్రవారం కొత్త కొండ వీరభద్ర స్వామికి విశేష అభిషేకం అమ్మవారి కుంకుమార్చన తీర్థప్రసాదాల తీసుకున్న తర్వాత దేవాలయం తరపున శేషవస్త్రములు సన్మానము వేద ఆశీర్వాదములు ఇచ్చారు. కొత్తకొండ దేవస్థానం నుండి తరవాత స్వాములతో కూర్చొని కాసేపు ముచ్చటతో అన్ని సక్రమంగా పూజా కార్యక్రమాలు భోజన కార్యక్రమాలు సక్రమంగా నడుస్తున్నాయా అని కార్యనిర్వాణాధికారి కిషన్‌రావుని మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తకొండ కార్యనిర్వానాధికారి పి కిషన్ రావు,అర్చకులు,సిబ్బంది నక్షత్ర దీక్ష మాల వేసుకున్న స్వాములు మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

## పెన్షన్ల సింహగర్జన విజయవంతం చేయాలి




**సైదాపూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల వికలాంగుల మండల అధ్యక్షులు జక్కోజు బిక్షపతి అధ్యక్షతన బొమ్మకల్ గ్రామంలో చేయూత పెన్షన్ల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల చేయూత పింఛన్దారుల పెంపుకై హైదరాబాద్ గ పరేడ్ గ్రౌండ్ స్టేడియంలో జరగనున్న మహాగర్జన సభ సెప్టెంబర్ 9న విజయవంతం చేయాలని కోరారు ఈ సభకు మండల కేంద్రం నుంచి వివిధ మండలాల నుండి దివ్యాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత చేనేత బీడీ కార్మికుల పెన్షన్ దారులు వేలాదిగా తరలివచ్చి ఇట్టి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజుమాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సంఘాల తిరుపతి సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టల రవీందర్ మండల ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ మాజీ సర్పంచ్ ఏరుకొండ సుధీర్ ఎమ్మార్పీఎస్ దుదనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల.సమ్మయ్య, హుజురాబాద్ మండల ఇంచార్జీ మొలుగురి అశోక్ దేవసాని ప్రియదర్శిని పద్మ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ మట్టెల రవీందర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోరగల రమేష్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల సమ్మయ్య మైల రాజు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**చిగురుమామిడి: ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :**మండలంలోని కొండాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండాపూర్ విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి జగదీశ్వర చారి ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రామస్వామి కోశాధికారిగా ఉమ్మడి పెద్ద సదానందం సంయుక్త కార్యదర్శిగా వేమునూరు సంపత్ సహాయ కార్యదర్శిగా ఉమ్మడి అనిల్ గౌరవ సలహాదారుగా ఉమ్మడి భీష్మచారి ప్రచార కార్యదర్శిగా ఉమ్మడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి విజయ్ కుమార్, వేమునూరి కేదారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వేమునూరి భాస్కర్,ఉమ్మడి రాజమౌళి, వేమునూరి కనకచారి, ఉమ్మడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యవర్గం సంఘ బలోపేతానికై కృషి చేసి సంఘ స్థలము, కమిటీ హాలు కొరకై కలియుగ దైవం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు పాటుపడుతామని తెలిపారు

## డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్



**కమలాపూర్, ఆగస్ట్ 23 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల పరిధిలో జిల్లా కలెక్టర్ గూడూరు, కమలాపూర్ గ్రామపంచాయతీల పరిధిలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ లను పరిశీలించడం జరిగింది. అనంతరం దేశరాజుపల్లిలో నిర్మాణంలో ఉన్నటువంటి ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ గృహాలు మంజూరైన వారు తప్పనిసరిగా 45 రోజుల్లో బేస్మెంట్ లెవెల్ తీసుకురావాలని, ఎవరైతే సకాలంలో ప్రారంభించరో వాటిని రద్దుచేసి అర్హులకు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా నిర్మాణంలో ఉన్న మంజూరైన గృహాలన్నీ కూడా సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె.బాబు, మండల తాసిల్దార్ సురేష్, హౌసింగ్ సిద్ధార్థ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం పర్యటన

## హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి



**హుస్నాబాద్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయ ఈవో కిషన్‌రావు ,ఇతర అధికారుల తో కలిసి ఆలయ ఆవరణలో పెండింగ్ పనుల పురోగతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. అమ్మవా రి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించారు. సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. హుస్నాబా ద్‌కు చరిత్రాత్మక ఎల్లమ్మ గుడి, ఎల్లమ్మ చెరువుకి సంబంధించి అభివృద్ధి హుస్నాబాద్ నియోజకవర్గంలో , హుస్నాబాద్ మున్సిపాలిటీలో మార్పు తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుంది. 15 కోట్ల రూపాయలతో ఎల్లమ్మ చెరువు ఆధునీకరణ సుందరీకరణ అభివృద్ధి జరుగుతుంది. బతుకమ్మ ,దసరా పండగ లోపు అభివృద్ధి పురోగతి ఉండాలని కాంట్రాక్టర్లు, మున్సిపల్, ఇతర అధికారులతో సమీక్ష చేసుకున్నాం. భవిష్యత్‌లో టూరిజం హబ్‌గా కప్పు గుట్ట ,హరిత హెూటల్ తేవడం చెరువులు అన్ని రకాల అభివృద్ధి చేసి వాటర్ బోట్స్ తీసుకొస్తామన్నారు. ఎల్లమ్మ చెరువుకి కాకతీయుల కాలం నాటి చరిత్ర ఉంది. దానిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎల్లమ్మ గుడి కాంపౌండ్ పెట్టుకున్నాం. పండగలకు వచ్చే వారికి జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం మాదిరి అక్కడే ఉండి బోజనాలు కార్యక్రమాలు చేసుకునేలా స్థలం ఉంది అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. హుస్నాబాద్ పట్టణ ఆసుపత్రి పనులు వేగ వంతంగా జరుగుతున్నాయి. అది పూర్తికాగానే పీజీ కాలేజీ ఇక్కడికి వస్తుంది. దానికి సంబంధించిన పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు డివైడర్ మధ్య సెంట్రల్ లైటింగ్ జరుగుతుంది. ఎల్లమ్మ చెరువు నుండి మల్లె చెట్టు వరకు డివైడర్‌తో కూడిన డబుల్ రోడ్డు వస్తుంది. కొత్త చెరువు అభివృద్ధి ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తామన్నారు. జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం. నగర అభివృద్ధికి ,నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఇంజినీరింగ్ కాలేజీ, ఇండస్ట్రియల్ పార్క్, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ ,నాలుగు జిల్లాలో నాలుగు లైన్ రోడ్లు, జనగాం రోడ్డులు వస్తున్నాయి, రైతాంగానికి వెన్నముఖ ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## పోలీసులు, అధికారుల పహారా మధ్య

# యూరియా టోకెన్ల పంపిణీ

### మహిళా రైతులను అగౌరవపరిచిన ఏవో- సింగిల్ విండో సొసైటీ ముందు బారులు తీరిన రైతులు



**సైదాపూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండల కేంద్రంలో సింగిల్ విండో సొసైటీ గోదాం ముందర పోలీస్ వ్యవసాయ అధికారులు సింగిల్ విండో సిబ్బంది పహార మధ్య యూరియా టోకెన్ల పంపిణీ ఎంత దారుణం పోలీసులను పహార పెట్టి మరి టోకెన్ల పంపిణీ చేస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు స్వేచ్ఛ లేదు రైతు పండించే పంటకు విలువలేదు మూడు రోజులుగా పడిగాపులు కాస్తున్న యూరియా దొరకడం లేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ప్రెస్ మీట్ పెట్టి మరి అన్ని షాపులలో యూరియా ఉన్నది కొరత లేదు అని దొంగ మాటలు చెబుతున్నారు రైతుల గోస పెడితే మీకు పుట్టగతులు ఉండవు కాబట్టి తక్షణమే రైతుకు యూరియా పంపిణీ చేయాలని కోరుతున్నాం. యూరియా కోసం రైతులు క్యూలైన్లో నిలబడడం జరిగింది. యూరియా దొరకక రైతులు చాలా అవస్థలు పడుతున్నారు. తక్షణమే వారికి యూరియా సకాలంలో అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులందరూ కోరుతున్నారు. రైతులందరూ మమ్ముల పట్టించుకునే నాధుడే లేడా అని ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఇబ్బందులు జరగకుండా సైదాపూర్ ఎస్సై సీహెచ్ తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బందితో యూరియా బస్తాల పంపిణీ చేపట్టారు

**మహిళా రైతులను అగౌరపరిచిన ఏవో వైదేవి**

మండల పరిధిలో ఉన్న మహిళా రైతులు యూరియా దొరకక అవస్థలు పడుతూ వే సైదాపూర్ సింగిల్ విండో గోదాంలో యూరియా కోసం క్యూ లైన్లో నిలబడ్డ మహిళల రైతుల వచ్చి ఆమె మాట్లాడుతూ అమ్మాయి ఏమన్నా పప్పు దినుసుల వండుకొని తింటారా ఏం చేసుకుంటారు అని వ్యంగంగా మాట్లాడడం పట్ల మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మహిళల పట్ల మండలాధికారులు చులకన భావంతో మహిళలను చూడవద్దని అట్లాంటి వారు ఉంటే వారి పద్ధతులు మార్చుకోవాలని మహిళలు రైతులు హెచ్చరించారు.

## జూబ్లిహిల్స్ ఉప ఎన్నికపై చర్చలు



**పటాన్‌చేరు, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ప్రగతిభవన్లో ఎసిసి జనరల్ సెక్రెటరీ విశ్వనాథన్ అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (చిన్న ముదిరాజ్) బాలమురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మరియు ఇంచార్జీలు పాల్గొని గ్రామ పంచాయతీ లలో ప్రారంభమైన కొత్త పనులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి వివేక్ వెంకటస్వామి,పన్నెం ప్రభాకర్.తుమ్మల నాగేశ్వరరావు లు సూచించారు.అలాగే జూబ్లిహిల్స్ ఉపఎనికపై చర్చలు జరిగాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు,తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్లు . టిపిసిసి జనరల్ సెక్రెటరీ బాలమురళీకృష్ణ చిన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

## హెచ్ఎం ఉమాదేవిని సన్మానించిన మాజీ సర్పంచ్



**సైదాపూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలంలోని పెరిక పల్లి ప్రభుత్వ ఉన్నత హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా పదవి విరమణ చేసిన డి.శ్రీనివాస్ స్థానంలో పెర్కపల్లి పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలుగా ఈ ఉమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ హెచ్ఎం ఈ ఉమాదేవిని పెరికపల్లి మాజీ సర్పంచ్, రిటైర్డ్ ఎంఈఓ బత్తుల కొమురయ్య శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులను ఎక్కువ శాతం హాజరయ్యే విధంగా, మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని మండలంలోని అన్ని పాఠశాలల కన్నా మన పాఠశాల ఉత్తీర్ణత శాతం ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు కె ప్రతిభ, జె అంజయ్య,కె రమాదేవి, ఆర్ మురళీ మనోహర్, ఏ లక్ష్మి, సిహెచ్ ప్రభావతి, ఎస్ నీరజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ రాజు




**భీమదేవరపల్లి, ఆగష్టు 23 (పీపుల్స్ డైరీ) :** ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు, ప్రజలు,గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా జరు పుకోవాలని ముల్కనూర్ నూతన ఎస్సై రాజు అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.గణేష్ ప్రతిమ ఎత్తు,మండపం స్థలం,నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్లో నమోదు చేయాలన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారన్నారు.గణేష్ విగ్రహాలను రోడ్లపై ఏర్పాటు చేయకుదన్నారు. ప్రజలకు, వాహన దారులకు ఇబ్బం దులు కలగకుండా చూడాలన్నారు. పోలీస్ సూచనలను, సలహాలను పాటించాలన్నారు. విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితో మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు నివారించడా నికి నీటి బకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. శబ్ద కాలుష్యం నివారించడానికి పరిమిత శబ్దంతో స్పీకర్లు వాడాలన్నారు.మండపం వద్ద రాత్రి సమయంలో ఇద్దరు వాలంటీర్లు ఉండాలి.నిమజ్జనం సమయంలో ప్రతి మండపం వద్ద చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలన్నారు.

## రైతన్నల కోసం బీఆర్ఎస్ మహాధర్నా



**చిగురుమామిడి, ఆగష్టు 23 (పీపుల్స్ డైరీ) :** చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పనితీరుకు నిరసనగా చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో కలిసి మాట్లాడుతూ ఎరువుల విషయంలో రైతులను మోసం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు... రైతులు కోడి కూయకముందే ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నారని ఒక్క బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారని అన్నదాతను అరిగోసలు పెడుతుందని అన్నారు.అందరి కడుపు నింపే అన్నదాతను పాద రక్షల పాల్జేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాపం ఊరికే పోదు అన్నారు. అలాగే వ్యవసాయ మంత్రి, రవాణా శాఖ మంత్రులు రైతులను హేళన చేయడం శోచనీయం వెంటనే వారి మాటలు విరమించుకుని తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు అందజేయకపోతే మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు మామిడి అంజయ్య,జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం,మాజీ ఎంపిటిసి మిట్టపెల్లి మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, పిల్లి వేణు,కత్తుల రమేష్, బిల్లా వెంకట్ రెడ్డి, బోయిని రమేష్,సిరాజ్ పాషా,తోడేటి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతి రెడ్డి, నాయకులు శరవంద రెడ్డి, గౌరీ శంకర్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామ కార్మికులకు, పారిశుద్ధ సిబ్బందికి సన్మానం



**కోహెడ, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం పోరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సిబ్బందికి,పారిశుద్ధ కార్మికులకు గ్రామస్థుల సమక్షంలో సన్మానం చేసిన మండల ఎంపిడివో కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీనాథ్ మహర్షి, కార్యదర్శులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే

## బ్యాగ్ లెస్ డేలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు

**ఖమ్మం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాల యం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో



బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్ర మాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారా యణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్శ్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులుపాల్గొన్నారు.



# తండ్రిని కోల్పోయిన ఇంటర్ విద్యార్థికి చేయూత

## ఆర్థిక సహాయం అందించిన శ్రీవిద్యా జూనియర్ కళాశాల యాజమాన్యం

**పినపాక, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** చదువులో ప్రతిభదాడుతూ ఇటీవలే తండ్రిని కోల్పోయిన విద్యార్థికి శ్రీవిద్య జూనియర్ కళాశాల యాజమాన్యం మానవత్వం చాటుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాంబాయిగూడెం గ్రామానికి చెందిన రాచకొండ సిద్ధార్థ అనే విద్యార్థి తమ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఇటీవల తండ్రి సాంబయ్య ను కోల్పోయాడు. ఆర్థిక పరిస్థితులు బాగాలేదన్న విషయం గమనించిన శ్రీవిద్య కరస్పాండెంట్ నిరోషా రెడ్డి మానవత్వం చాటుకుంటూ 20వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యాన్ని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కళాశాల వద్ద అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి, సిబ్బంది బాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవాని రామలింగేశ్వర స్వామికి అన్నాభిషేకం

**మేడ్చల్ కీసర, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం కీసరగుట్ట శ్రావణమాసం చివరి రోజు అమావాస్య కావడంతో రామలింగేశ్వర స్వామికి తైలాభిషేకం అన్నాభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో ఆలయ చైర్మన్ నారాయణ, శర్మ ఈవో కట్టా సుధాకర్ రెడ్డి ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్స్ వెంకటేష్ శర్మ, రమేష్ శర్మ, ఉమాపతి శర్మ, నాగలింగం శర్మ, ట్రస్ట్ బోర్డు మెంబర్లు నల్ల మధుసూదన్ రెడ్డి, కందడి రాజిరెడ్డి, దుర్గా ప్రసాద్ గౌడ్ ,రాజు, అర్చకులు పాల్గొన్నారు. అమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.



# మహాధర్నాకు భారీగా తరలిన యుటిఎఫ్ శ్రేణులు





**ఏన్కూరు, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సీ నివేదికను తెప్పించుకొని 1.7.2023 నుండి అమలు చేయాలని, బకాయిపడిన ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమానికి ఏన్కూరు మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు నాయకత్వంలో మండలం నుండి టీఎస్ యుటిఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు.మండల అధ్యక్షులు బి.రాంచంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,మండల నాయకులు బి.శ్యామ్ కుమార్,బి.సింగ్యా,రమేష్, మురళీ మోహన్ కృష్ణారావు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసిల్దార్

**ఏన్కూర్, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని ఎర్రబోడు తండా ఎస్టీ హాస్టల్ ను శనివారం తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు తనిఖీ చేశారు. రిజిస్టర్లను, పాఠశాల పరిసరాలను, వంటలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలను అందించాలని సూచించారు. విద్యార్థులకు సరిపడా భోజనం వడ్డించాలని, ఎలాంటి లోటు పాట్లు జరిగిన సహించేది లేదని తాసిల్దార్ అన్నారు. అదేవిధంగా ఏనుకూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలను, రిజిస్టర్‌లను పరిశీలించారు.



# పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే



**ఏన్కూర్,ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ప్రతి నెల 4 వ శనివారాన్ని పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో శనివారం అన్ని పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పాఠశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.జాయ్ ఫుల్ లెర్నింగ్ కార్యక్రమాలు చేశారు. విద్యార్థులతో వివిధ రకాల బొమ్మలు తయారు చేయించరు. ఆకులతో, అట్ట ముక్కలతో బొమ్మలు తయారు చేయించారు. మట్టితో వినాయక విగ్రహాలను విద్యార్థులతో తయారు చేయించారు. క్విజ్ పోటీలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులతో పాటలు పాడించారు. ఏక పాత్రాభినయం చేయించారు. నాటికలు వేయించారు. విద్యార్థులంతా కార్యక్రమంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా పాఠశాలలో హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మంగు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**కారేపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు, మండల కార్యవర్గ సభ్యులు గుగులోత్ మంగు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబాబు అన్నారు. జమాల్ పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల కోలుకొని మృతి చెందిన గూగులోత్ మంగు భౌతిక గాయాన్ని సందర్శించి పార్టీ అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతా దేవి, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామాలక్ష్మి, కూచిపూడి రవీంద్రబాబు, శంకర్, బంధం నాగయ్య తదితరులున్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకిచ్చిన హామీలు అమలు చేయాలి

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు లకావత్ రాములు



**కారేపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండల కేంద్రంలో శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు లకవత్ రాములు మాట్లాడుతూ...సమగ్ర శిక్షా ఉద్యోగులు గత సంవత్సరం డిసెంబర్ 10.2024 నుండి సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం జనవరి 6.2025 న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో చర్చలు జరిపి నాన్ ఫైనాన్షియల్ అంశాలు రెండు నెలల్లో అమలు చేస్తామని 6 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు అమలు చేయకపోవడం, విధి నిర్వహణ లో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది వరకు చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లేకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని స్వయాన ప్రస్తుత ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి కూడా ముఖ్యమంత్రి అయినప్పటికీ ఇప్పటికి న్యాయం జరగకపోవడం చాలా బాధాకరమని ఇకనైనా మాకు న్యాయం చేయాలని కోరారు.

# పలు సమస్యలపై అధికారులకు విన్నవించిన బీజేపీ బృందం

**కారేపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** సింగరేణి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి బృందం శనివారం తాసిల్దార్, ఎండిఓల ను కలిసి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో ఉన్న సమస్యల గురించి, ఇందిరమ్మ ఇండ్ల సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... సింగరేణి మండలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గ్రామపంచాయతీ లలో పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ముఖ్యంగా వీధిలైట్ల సమస్య, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, వర్షాలకు చిత్తడిగా మారిన గ్రామపంచాయతీలలో, గ్రామాలలో నిల్వ ఉంచిన నీటి తొట్లలో నీరు తొలగించి దోమలు అధికంగా ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించి, చెత్తను తొలగించి నివారణ చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి తోలకాల వల్ల ట్రాక్టర్లు అధిక వేగంతో తోలడం వల్ల రోడ్లు గుంతలుగా మారి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రాక్టర్ల వల్ల గుంతలుగా మారిన రోడ్లను పూడ్చే విధంగా మరమ్మతులు జరిపించి నిజాయితీ గల సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు, గుంటలుగా మారిన రోడ్లను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచన మేరకు శనివారం సాయంత్రం కారేపల్లిలో మండల అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లె నిద్రలో భాగంగా పలు రైతు కుటుంబాలను కలిసి, వారి వ్యవసాయ స్థితిగతులు, యూరియా, మందుల కొరత గురించి అడిగి తెలుసుకున్న బిజెపి నాయకులు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ప్రభారి మండేపూడి నాగేశ్వరరావు, కన్వీనర్ సుజాత, సీనియర్ నాయకులు తురక నారాయణ, రామ్మూర్తి, ఇస్లావత్ సురేష్, జ్యోతి, కోటి, సత్యవతి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# దాతల సహకారం అభినందనీయం



**వేములపల్లి, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు టై, బెల్టులు వారి సొంత ఖర్చుల తో దానం చేయడం అభినందనీయమని వేములపల్లి ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని అమనగల్లు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ ఝాన్సీ రాణి అధ్యక్షతన , దాత యువ నాయకుడు పి సందీప్ 6వేల రూపాయల తో 108 మంది విద్యార్థులకు టై, బెల్టులను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా విద్యానందిస్తు న్నామన్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా సేవలందించిన ఏ.రాధకు వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, సైదులు, నరసయ్య పాల్గొన్నారు.

# ఖమ్మం మేయర్ స్థానం రిజర్వేషన్ ఎస్సీ చేయాలి

**ఖమ్మం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది, కానీ ఇంతవరకు ఎస్సీలకు రిజర్వేషన్ మేయర్ కాలేదు, ఈసారి వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానం ఎస్సి సామాజికవర్గానికే కేటాయించాలని మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ కమిషనర్ ని కోరడం జరిగింది. దానికి కమీషనర్ స్పందిస్తూ ఎన్నికల కమిషన్ వారికి విన్నవిస్తామని చెప్పడం జరిగింది, తదనంతరం 52వ డివిజన్ స్థానిక సరిత క్లినిక్ గుట్టమీద నీటి సమస్య ఉన్నందువలన దానిపై కమీషనర్ కి సరిత క్లినిక్ గుట్టమీద సుమారు 150 కుటుంబాలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వారు పనికి పోతేనే ఇల్లు గడుస్తుంది రెండు గంటలు నీళ్లకోసమే సమయాన్ని కేటాయించాల్సి వస్తుంది, కాబట్టి దీనిపై ఆలోచించి వెంటనే వారికి ఇంటింటికీ మిషన్ భగీరథ పైపు కనెక్షన్ ను ఇచ్చి నిరుపేద కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని



దీనిపై కమీషనర్ వెంటనే స్పందించి త్వరలో గుట్టమీద ఇంటింటికి పైపు కనెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేస్తానని వారు చెప్పడం జరిగింది, సరిత క్లినిక్ గుట్టపై మిషన్ భగీరథ నీటిని కనెక్షన్లు ఆ 150 కుటుంబాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ఈ సందర్భంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇంచార్జ్ దామల్ల సత్యం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు, మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొని వినతి పత్రం అందజేశారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ఎమ్మెల్యే విఫలం

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి

**మొగుళ్ళపల్లి, ఆగస్టు 23(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో. మొగుళ్ళపల్లి మండల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తహసీల్దార్ జాలి సునీత రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ మండలం ప్రజలు చాలా కాలంగా రహదారులు, ఆరోగ్య సదుపాయాలు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, డిగ్రీ కాలేజీ సిబ్బంది లేమి వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



# స్మార్ట్ కిడ్జ్‌లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథులు

**ఖమ్మం, ఆగస్టు 23 (పీపుల్స్ డైరీ) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు. వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. పలు రకాల కూరగాయలతో, పండ్లతో, పూలతో, దినుసులతో, బియ్యం, బిస్కెట్స్, ఇడ్లీ, ఆకులు పలు రకాల ఆకృతులలో గణనాధులకు రూపం ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com